అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక



epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com



అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణుల మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955



సంపుటి : 17 సంచిక : 275 | 16-11-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00




## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

- సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి
- బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ

2 లో..

## రాహుల్‌గాంధీని కలిసిన సీఎం

# రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే నవీన్ ?యాదవ్? రాహుల్? గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్? యాదవ్?కు రాహుల్? గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.






## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

2 లో..

## 2027లో ఓడిస్తామంటూ

# కొత్త కథలు

- ఈసీని అధికార పార్టీ శాఖలా మార్చేశారు
- ప్రజల్లో ఈ భావన నానాటికి పెరుగుతోంది
- సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది
- సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్
- ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు



బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మోసం చేయడమే ఆయన నైజమని, పార్టీలో ఉంటూనే ద్రోహం చేశారని ఆమె ఆరోపించారు. ఈరోజు మెదక్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ... బీఆ ర్ఎస్ ఓటమికి కారణం తాను కాదని తప్పించుకోవడం హరీశ్‌రావుకు అల వాటని, ఆయన గురించి గట్టిగా మాట్లాడినందుకే తనను పార్టీ నుంచి బయటకు పంపారని గుర్తుచేశారు.

వార్త 2లో

## హరీశ్‌రావు నైజం మోసం

# చేయడమే

- పార్టీలో ఉంటూనే హరీశ్ ద్రోహం చేశారని ఆరోపణ
- కేటీఆర్ సోషల్ మీడియా వదిలి బయటకు రావాలని హితవు
- జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత





2 లో..

## బిహార్ బీజేపీలో తీవ్ర కలకలం..

## ఏరో ఇంజిన్ రాజధాని'గా

# దిశగా అడుగులు

- 2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు.

## ఎర్రవల్లి ఫాంహౌస్‌కు

# కేటీఆర్..

**హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో ఓటమి తర్వాత మ్నెదటిసారిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కలిశారు. కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ కు వెళ్లిన కేటీ ఆర్.. తమ పార్టీ అధినేతతో భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ బైపో ల్స్‌లో బీఆర్ఎస్ ఓటమి.. తదనంతర పరిణామాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. భవిష్యత్ కార్యచరణపైనా సమాలో చనలు చేసినట్లు సమాచారం. మరోవైపు జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశం కానున్నారు. మం గళవారం నాడు తెలంగాణ భవన్ వేదికగా కార్యకర్తలతో భేటీ కానున్నారు.



## హుస్నాబాద్ బస్సు స్టేషన్ కు లింక్

# కాలువ ఏర్పాటు చేయండి: పొన్నం

**సిద్దిపేట: అక్షరకలం ప్రతినిధి**

ఇటీవల భారీ వర్షాలు కురవడంతో హుస్నాబాద్ బస్సు స్టేషన్ నీట మునిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నీట మునగకుండా లింక్ కాలువ ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన హుస్నాబాద్ బస్సు స్టేషన్ ప్రాంతాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించడం జరిగింది. భవిష్యత్ లో బస్సు స్టేషన్ లో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ సందర్శించారు. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం లోడ్ అయిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేశామని, వారి ఖాతాలో డబ్బులు కూడా జమయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.



# అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

### సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి

### బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్?స్టేషన్?లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

### పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్

### సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ హైకోర్టు వెబ్?సైట్?ను సైబర్? నేరగాళ్లు హ్యాక్? చేశారు. ఆర్డర్? కాపీలు డౌన్?లోడ్? చేస్తుండగా ఆన్?లైన్? బెట్టింగ్? సైట్? తెరచుకుంది. వెబ్?సైట్? హ్యాకింగ్?పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు? ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్? ఫైల్స్?కు బదులుగా బీడీజీ స్లాట్? బెట్టింగ్? సైట్? వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్?సైట్? హ్యాక్?పై సైబర్?క్రైమ్? పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్?బుక్? ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్?లు పంపిస్తున్నారని హైదరాబాద్? సీపీ సజ్జనార్? తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్?లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్?లు, వీడియో కాల్స్ బ్లాక్? చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్? చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్? మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్? సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

# హరీశ్‌రావు నైజం మోసం చేయడమే

### పార్టీలో ఉంటూనే హరీశ్ ద్రోహం చేశారని ఆరోపణ

### కేటీఆర్ సోషల్ మీడియా వదిలి బయటకు రావాలని హితవు

### జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మోసం చేయడమే ఆయన నైజమని, పార్టీలో ఉంటూనే ద్రోహం చేశారని ఆమె ఆరోపించారు. ఈరోజు మెదక్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ... బీఆ ర్ఎస్ ఓటమికి కారణం తాను కాదని తప్పించుకోవడం హరీశ్‌రావుకు అల వాటని, ఆయన గురించి గట్టిగా మాట్లాడినందుకే తనను పార్టీ నుంచి బయటకు పంపారని గుర్తుచేశారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, 15 మంది ఇండిపెండెంట్లు ఎవరికి మద్దతివ్వాలని తనను అడిగితే తనకు సం బంధం లేదని చెప్పానని, అయితే వారే హరీశ్‌రావు వద్దకు వెళ్లగా 'మీ ఇష్టం' అని ఆయన సమాధానమిచ్చారని కవిత ఆరోపించారు. తాను బీఆర్ఎస్‌లో లేను కాబట్టి దూరంగా ఉన్నానని, కానీ పార్టీలో కీలక నేతగా ఉన్న హరీశ్‌రావు ఇలా వ్యవహరించడం మోసం చేయడమేనని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు పేరుకే కృష్ణార్జునులని, ట్వీట్లు చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమ ఆస్తులు పెంచుకున్నారు కానీ, పార్టీ కేడర్‌ను పెంచుకోలేదని కవిత దుయ్యబట్టారు. జగదీశ్ రెడ్డి, మదన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి వారికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒకప్పుడు కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించి పార్టీని వీడిన పద్మా దేవేందర్‌రెడ్డికి ఇప్పుడు హరీ శ్‌రావు ఎందుకు మద్దతిస్తున్నారని నిలదీశారు. మరోవైపు, ప్రస్తుత ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యో గాల కల్పనలో విఫలమైందని, యువతకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. హరీశ్‌రావు బినామీలకు, వారి కంపెనీలకు ముఖ్యమంత్రితో సంబంధాలున్నాయని కూడా ఆమె ఆరోపించారు.

# తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి

### సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

### కేసు నమోదు చేసి దర్యాప్తు

### ప్రారంభించిన పోలీసులు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం తీవ్ర కలకలం రేపింది. కొందరు వినియోగదారులు ఆర్డర్ కాపీలు, కేసుల వివరాల కోసం సైట్‌ను యాక్సెస్ చేయగా, అది అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ వెంటనే హైకోర్టు వెబ్‌సైట్ స్థానంలో ఓ బెట్టింగ్ సైట్ ప్రత్యక్షమవడంతో సిబ్బంది, న్యాయవాదులు షాక్‌కు గురయ్యారు.విషయాన్ని గుర్తించిన వెంటనే హైకోర్టు రిజిస్ట్రార్ సిబ్బంది హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హ్యాకింగ్ వెనుక ఎవరున్నారు? హ్యాకర్లు సర్వర్‌లోకి ఎలా యాక్సెస్ సంపాదించారు? సర్వర్ భద్రతలో ఏమైనా లోపాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.ఈ ఘటన కారణంగా హైకోర్టు వెబ్‌సైట్ సేవలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేసుకోవడంలో, కేసుల వివరాలు తెలుసుకోవడంలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం టెక్నికల్ బృందాలు వెబ్‌సైట్ భద్రతను బలోపేతం చేసే పనుల్లో నిమగ్నమయ్యాయి. న్యాయవ్యవస్థకు సంబంధించిన కీలక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు

### ఈసీని అధికార పార్టీ శాఖలా మార్చేశారు

### ప్రజల్లో ఈ భావన నానాటికి పెరుగుతోంది

### సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది

### సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్

### ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు

పాట్నా, అక్షరకలం ప్రతినిధి



: బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేయగా, ఉత్తర్?ప్రదేశ్?లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి.లఖ్?నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్?ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు."లఖ్?నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగిపోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికీ వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు" అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు."ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. '24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం. పీడీఏ ప్రభుత్వం తెస్తాం' అని చెబుతుంటే ప్రజలు నమ్ముతున్నారా లేదా వారికి బాగా తెలుసు" అని ఇటీవల అన్నారు. అయితే ఇప్పుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యల తర్వాత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అఖిలేశ్ యాదవ్ ఇప్పుడు స్పష్టంగా సమాజ్?వాదీ పార్టీని 2027 సమరానికి సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమ కోర్ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడంతో పాటు, బీఎస్పీ ఖాళీ చేసిన స్పేస్‌ను ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.అయితే అంతకుముందు మరో పోస్ట్ పెట్టారు. బిహార్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి మాట్లాడారు. బీజేపీ ఎన్నికల కుట్ర మరోసారి బయటపడిందని వ్యాఖ్యానించారు. అందుకే బిహార్?లో వాళ్లు వాడిన ట్రిక్? బంగాల్?, తమిళనాడు, ఉత్తర్?ప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో అది సాధ్యం కాదని తెలిపారు. ఇకపై అలాంటి ఆడనివ్వమని చెప్పారు. సీసీటీవీ లాగా, తమ పీపీటీవీ ఉంటుందని చెప్పారు. తమ వాచ్‌డాగ్ అప్రమత్తంగా ఉండి బీజేపీ ప్రణాళికలను అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీజేపీ ఒక పార్టీ కాదని, మోసమని ఆరోపించారు.ఇదిలా ఉండగా, బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయాన్ని సాధించింది. మొత్తం 243 స్థానాల్లో 202 సీట్లు గెలుచుకుని అధికారం దక్కించుకుంది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ 89 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలవగా, జేడీయూ 85, ఎల్జేపీ (రామ్ విలాస్?) 19, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు దక్కించుకున్నాయి. మహాగఠ్?బంధన్? దారుణంగా నిరాశపరిచింది. ఆర్జేడీ 25, కాంగ్రెస్ 6, సీపీఐ(ఎంఎల్)2, సీపీఐ(ఎం) 1 స్థానాలను గెలుపొందాయి.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

### మరింత పారదర్శకంగా పని చేయాలి

### ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్

### ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి

### 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు?

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

# విశాఖ సీఐఐ సదస్సు సూపర్ సక్సెస్

### అంచనాలకు మించి పెట్టుబడుల వెల్లువ

### పారిశ్రామికవేత్తలను ఆకట్టుకోవడంలో సఫలం

### సక్సెస్ వెనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర కృషి

అమరావతి, అక్షరకలం ప్రతినిధి

విశాఖ సీఐఐ సదస్సు సూపర్ సక్సెస్ అయిందంటే.. దానికి కొన్ని నెలలపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన కృషే కారణం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌తో పాటు మిగిలిన మంత్రులు పట్టువదలకుండా చేసిన ప్రయత్నాలు.. దేశ విదేశాలు తిరిగి పారిశ్రామికవేత్తలను ఆకట్టుకోవడంతోనే ఇది సాధ్యమైంది. అన్నింటికీ మించి.. ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలు, పరిశ్రమలకు ఇస్తున్న ప్రోత్సాహకాల కారణంగా.. అసాధ్యం, సుసాధ్యమైంది. కంపెనీలను తీసుకురావాలి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. రాష్ట్రాన్ని డబుల్ ఇంజన్ స్పీడ్‌తో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పెట్టుబడుల సదస్సు ఏర్పాటు చేసింది ఏపీ ప్రభుత్వం. ఈ సదస్సులో పారిశ్రామికవేత్తల నుంచి ఓ రేంజ్‌లో స్పందన వచ్చింది. పెట్టుబడులు వెల్లువలా వచ్చాయి. పెద్ద ఎత్తున క్యూ కట్టిన కంపెనీలు.. అంచనాలకు మించి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. సదస్సు ప్రారంభానికి ముందే సీఎంతో పాటు మంత్రులను కలిసి ఒప్పందాలు చేసుకున్నాయి.. పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు. విశాఖ భాగస్వామ్య సదస్సులో భాగంగా తొలిరోజే 400 కంపెనీలతో ప్రభుత్వానికి ఒప్పందం కుదిరింది. ఆయా కంపెనీలు పెట్టబోతున్న పెట్టుబడుల విలువ ఎంతో తెలుసా%ొ%? అక్షరాలా.. 11లక్షల 91 వేల 972 కోట్ల రూపాయలు. ఈ పెట్టుబడుల ద్వారా 13లక్షల 32వేల 445 మందికి ఉపాధి లభించబోతోంది. వాస్తవానికి శుక్రవారం (నవంబర్ 14) నుంచి %జ××% సదస్సు. కానీ.. ఒకరోజు ముందే.. అంటే గురువారమే రూ. 3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. శుక్రవారం ఒక్కరోజే 365 కంపెనీలతో 8లక్షల 26 వేల 668 కోట్ల రూపాయల పెట్టుబడుల కోసం అవగాహనా ఒప్పందాలు చేసుకుంది ప్రభుత్వం. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 41 ఒప్పందాలు జరగ్గా, మంత్రుల ఆధ్వర్యంలో మరో 324 ఒప్పందాలు కుదిరాయి. మంత్రి నారా లోకేశ్ లక్షా 38 వేల 752 కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు చేసుకోగా.. మిగిలిన మంత్రులు కూడా భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకున్నారు. వీటి ద్వారా 12 లక్షల మందికి పైగా ఉపాధి లభిస్తుంది. గురువారం, శుక్రవారం జరిగిన ఒప్పందాల్లో మొత్తం ఏడు రంగాల్లో పెట్టుబడులు వచ్చాయి. అత్యధికంగా వాణిజ్యం, పరిశ్రమల రంగంలో 121 ఒప్పందాలు జరిగాయి. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో 95 ఒప్పందాలు.. విద్యుత్ రంగంలో 44 ఒప్పందాలు కుదిరాయి. విద్యుత్ రంగంలో రాబోతోన్న 5లక్షల 11వేల 502 కోట్ల పెట్టుబడులతో 2లక్షల 45వేల 222 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయి. ఐఅండ్ఐ విభాగంలో 2 లక్షల 5 వేల 8 కోట్ల పెట్టుబడులతో 3 లక్షల 5 వేల 574 మందికి ఉద్యోగాలు వస్తాయి. ఉద్యోగాలు రాబోతున్నాయి. లక్షా పది వేల కోట్లతో వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. రెండు లక్షల 16 కోట్ల పెట్టుబడులకు బ్రూక్‌ఫీల్డ్ ఒప్పందం చేసుకుంది.

# బిహార్ బీజేపీలో తీవ్ర కలకలం..

### పార్టీ నుంచి కేంద్ర మాజీమంత్రి

### సహా ముగ్గురు సస్పెండ్

పాట్నా, అక్షరకలం ప్రతినిధి

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన తర్వాతి రోజే.. బీజేపీ సంచలన నిర్ణయం తీసుకుంది. బిహార్ ఎన్నికల సమయంలో.. బీజేపీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు సీనియర్ నేతలను సస్పెండ్ చేయడం ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర అలజడి రేపింది. ఇక సస్పెన్షన్ వేటు పడిన ముగ్గురిలో కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నేత ఆర్‌కే సింగ్ కూడా ఉండటం గమనార్హం. ఆర్‌కే సింగ్‌తోపాటు.. ఎమ్మెల్సీ అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌లపై వేటు పడింది.ఇక బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇంఛార్జ్ అరవింద్ శర్మ ఈ ముగ్గురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీకి నష్టం కలిగించినందుకు గాను.. వారిని ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేశారు. ఆరా నియోజకవర్గం నుంచి గెలిచిన మాజీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్ .. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి బీజేపీ నాయకత్వంపై, బిహార్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇక మరీ ముఖ్యంగా బిహార్ బీజేపీలో కీలక నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. ఎన్నికల వ్యూహకర్త, జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ చేసిన అవినీతి ఆరోపణలకు తోడు.. ఆర్‌కే సింగ్ కూడా సామ్రాట్ చౌదరిపై తీవ్ర విమర్శలు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. సామ్రాట్ చౌదరి, బిహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్‌ను.. హత్య నిందితులు అంటూ ఆర్‌కే సింగ్ అభివర్ణించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. ఇలాంటి నాయకులకు ఓటు వేయడం కంటే.. నీళ్లలో మునిగి చావడం మంచిదని బిహార్ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఈ సందర్భంగా సామ్రాట్ చౌదరి.. చదువుకున్న చదువుపై వచ్చిన అనుమానాలను ఆయన నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా.. జేడీయూకు చెందిన గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు అనంత్ సింగ్‌ను టార్గెట్ చేస్తూ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్‌కే సింగ్ తీవ్ర విమర్శలు చేసిన.. సామ్రాట్ చౌదరి, ఆర్‌కే సింగ్ కూడా తమ నియోజకవర్గాల్లో ఈ ఎన్నికల్లో విజయం సాధించారు.బిహార్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన ఆర్‌కే సింగ్.. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శిగా పనిచేశారు. 2013లో బీజేపీలో చేరిన ఆర్‌కే సింగ్.. 2014, 2019లో ఆరా నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2014 నరేంద్ర మోదీ కేబినెట్‌లో.. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. బీజేపీ తీసుకున్న ఈ సస్పెన్షన్ నిర్ణయం కేవలం తాత్కాలిక ప్రక్రియ మాత్రమేనని.. త్వరలోనే ఈ ముగ్గురినీ పార్టీ నుంచి బహిష్కరించనున్నట్లు బిహార్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

# ఆంధ్రప్రదేశ్ ఆధునికం

## విశాఖలో అట్టహాసంగా

### సిఐఐ సదస్సు

### ఎపి గ్రోత్ ఇంజన్‌గా మారిందన్న పలువురు పారిశ్రామికవేత్తలు

**విశాఖపట్టణం**

30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు విశాఖపట్నంలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సును భారతదేశ ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. భాగస్వామ్య సదస్సుకు కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ విజయానంద్, సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మెమానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా కరణ్ అదానీ, యూసఫ్ అలీ, బాబా కల్యాణి తదితర దిగ్గజ పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సదస్సులో దేశ, విదేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందని అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో కరణ్ అదానీ పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెలిపారు. దీనికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని స్పష్టం చేశారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలను కూడా అదానీ సంస్థ కల్పించిందని నొక్కిచెప్పారు. ఏపీ వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని చెప్పుకొచ్చారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏపీని మంత్రి నారా లోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు



విజన్‌కు అనుగుణంగా ఏపీకి అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయని జీఎంఆర్ సంస్థ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మల్లిఖార్జునరావు పాల్గొని ప్రసంగించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకోసిస్టంను ఆంధ్రప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామని వివరించారు. మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ కేంద్రం కూడా భోగాపురం ఎయిర్ పోర్టుకు వస్తోందని వెల్లడించారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు ఏపీలో ఇప్పుడు సాకారం అవుతున్నాయని మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ అమిత్ కల్యాణి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని తెలిపారు. ఏపీ వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వివరించారు. నౌకా నిర్మాణం, పర్యాటక, తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఏపీతో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకెళ్తోందని భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సుచిత్రా కె.ఎల్లా పాల్గొని ప్రసంగించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని తెలిపారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతోందని చెప్పుకొచ్చారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారని ఉద్ఘాటించారు. అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సిన్ తయారు చేసి అందించిందని సుచిత్రా కె.ఎల్లా పేర్కొన్నారు.

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

### పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం

### మొత్తం 9మంది మృత్యువాత

**శ్రీనగర్,**

: జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మందుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## నౌగాం పేలుడు దురదృష్టకరం

### ఫోరెన్సిక్ నిపుణలకు కేసు అప్పగింత

### జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్

**శ్రీనగర్,**

జమ్ము కాశ్మీర్ ఫరీదాబాద్ లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 9 మంది దుర్మరణం చెందగా.. 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. నౌగామ్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ పేలుడు సంభవించింది. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగింది. ఈ ఘటనపై జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ స్పందించారు. ప్రమాదానికి సంబంధించి పలు విషయాలను వెల్లడించారు. జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ మీడియాతో మాట్లాడుతూ... ' నౌగాం పోలీస్ స్టేషన్ లో పేలుడు సంభవించింది. ఇదొక దురదృష్ట ఘటన. దీనిపై ఎలాంటి ఊహగానాలు చేయవద్దు. నౌగాం పోలీస్ స్టేషన్ ఓపెన్ ఏరియాలో పేలుడు పదార్థాలు ఉంచాము. ప్రొసీజర్ ప్రకారం ఫోరెన్సిక్ నిపుణులకు అప్పగించాము. గత రెండు రోజుల నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్ధాల ప్రొసీజర్ కొనసాగుతోంది. మా పోలీస్ సిబ్బంది శాంపిల్ ప్రాసెసింగ్ చాలా జాగ్రత్తగా నిర్వహించారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు శుక్రవారం రాత్రి 11. 20 గంటలకు యాక్సిడెంట్ జరిగింది. ఈ ఘటనపై ఎలాంటి ఊహగణాలు వద్దు. ఇది ఒక దురదృష్టకర సంఘటన మాత్రమే. ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు. మృతుల్లో ముగ్గురు ఎఫ్ఎస్ఎల్ నిపుణులు కూడా ఉన్నారు. 27 మంది పోలీసులు గాయపడ్డారు. ప్రస్తుతం వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నాము. ఈ ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాము' అని డీజీపీ నలిన్ ప్రభాత్ వెల్లడించారు.

## ఫోరెన్సిక్ విభాగంలో 60 పోస్టులు

### నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్,**

:తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలో 60 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయింది. సైంటిఫిక్ ఆఫీసర్స్, సైంటిఫిక్ అసిస్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ అసిస్టెంట్స్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 27 నుంచి డిసెంబరు 15 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు. నోటిఫికేషన్ పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో చూడాలని అధికారులు తెలిపారు.

## రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

### సిఎస్‌తో ఎడిబి ప్రతినిధుల చర్చలు

**హైదరాబాద్,**

ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మూసి నది సుందరీకరణ, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ తదితర ప్రాజెక్టులపై ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో మౌళిక సదుపాయాల కల్పన, రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ లో సివరేజ్ ప్లాంట్ ల నిర్మాణం. రోడ్ల విస్తరణ, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ అనుసంధానం, టి.ఎస్.ఆర్.టి.సి, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి లలో చేపట్టే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ వివరాలు, ఆర్ధిక పరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పరస్పర సహకారంతో నిర్దేశిరచిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనువైనదని దేశంలో ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్ గా ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, టిజిఐఐసి డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ కోర్సుల ఫలితాలు విడుదల

**హైదరాబాద్**

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్) రెండో సెమిస్టర్, దూరవిద్య ద్వారా అందించే అడ్వాన్స్‌డ్ డిఎ÷-లొమా కోర్సుల పరీక్షా ఫలితాలతో పాటు బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మొదటి సెమిస్టర్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## మేడారం జాతకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**హనుమకొండ,**

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిన మేడారం జాతరకు భక్తులందరూ సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకునేందుకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ నుంచి స్పెషల్ బస్సులను నడిపిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వరంగల్ రీజియన్ భక్తుల సౌకర్యార్థం హనుమకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు ఈనెల 16ఆదివారం నుంచి నడపడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకనుగుణంగా మేడారంకు బస్సులు నడపబడుతుందని, మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకు హనుమకొండ బస్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవలకు అందుబాటులో ఉంటారని, అన్ని ఎక్స్?ప్రెస్, పల్లెవెలుగు బస్సులలో మహిళలకు, ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందన్నారు. ఉచిత ప్రయాణానికి అనుమతించబడుతుందని కావున మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా వారి మొక్కలను తీర్చుకోగలరని కోరారు.

## పరకామణి కేసు విచారణ జరుగుతుండగా అనూహ్య ఘటన

### టిటిడి మాజీ ఏవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితి

**తిరుమల,**

తిరుమలలో పరకామణికి సంబంధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తితిదే మాజీ ఏవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే ట్రాక్‌పై విగతజీవిగా పడి ఉన్నారు. పరకామణి కేసులో విదేశీ డాలర్లను దొంగతనం చేసిన రవికుమార్‌పై అప్పట్లో ఏవీఎస్వో సతీశ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచగా అప్పట్లో రాజకీయ నాయకులు, తితిదే ఉన్నతాధికారులు, పోలీసుల ఒత్తిడితో ఆ కేసును న్యాయస్థానంలో సతీశ్ కుమార్ రాజీ చేసుకున్నారు. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ కేసుపై సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ బృందం ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తు కీలక దశకు చేరుకుంటున్న సమయంలో.. కేసు రాజీ చేసుకున్న సతీశ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. సతీశ్‌కుమార్ ప్రస్తుతం గుంతకల్లులో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన స్వస్థలం కర్నూలు జిల్లా పత్తికొండ. హుండీ సొమ్ము లెక్కింపు సమయంలో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తుండగా విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న సతీశ్ పట్టుకున్నారు. 2023 ఏప్రిల్‌లో రవిపై సతీశ్ ఫిర్యాదు చేశారు. 2023 మే 30న రవికుమార్‌పై విజిలెన్స్ అధికారులు ఛార్జ్‌షీట్ ఫైల్ చేశారు. కేసు నుంచి తప్పిస్తే తన ఆస్తులు తితిదేకి ఇస్తానని రవికుమార్ ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనతో అతడి ఆస్తులపై వైకాపా నేతలు కన్నేశారు. ఈ క్రమంలో రవికి చెందిన కొన్ని ఆస్తులు విరాళంగా తీసుకుంటున్నట్లు తితిదే బోర్డు తీర్మానించింది. 2023 సెప్టెంబర్ 9న లోక్‌అదాలత్‌లో కేసును వైకాపా నేతలు రాజీ చేయించారు. కూటమి సర్కారు వచ్చాక పరకామణి వ్యవహారం మళ్లీ వెలుగులోకి వచ్చింది. 2024 సెప్టెంబర్ నుంచి రవికుమార్ కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. మరోవైపు పరకామణి కేసును మళ్లీ విచారించాలని హైకోర్టు ఇటీవల సీఐడీని ఆదేశించింది. ఈ క్రమంలో తిరుమల శ్రీవారి పరకామణిలో దొంగతనం చేస్తుండగా రవికుమార్‌ను పట్టుకున్న సతీష్ ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపుతోంది. సతీష్ మృతిపై టీడీపీ సీనియర్ నేత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సంచలన కామెంట్స్ చేశారు. పరకామణిలో దొంగతనం జరుగుతుండగా రవికుమార్‌ను పట్టుకున్న సతీష్‌ను హత్య చేశారని ఆయన ఆరోపించారు. 'తాడిపత్రి వద్ద సతీష్ విగతజీవిగా పడి ఉన్నాడు. అత్యంత దారుణంగా సతీష్ కుమార్ హత్య గావింపపడ్డాడు. ఈ పరకామణి చోరీ అంశంలో వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. వారు చైర్మన్‌లుగా ఉన్న సమయంలో చోరీ, రాజీ జరిగింది. సుబ్బారెడ్డి హయాంలో టీటీడీలో ప్రత్యేకంగా రవికుమార్‌ను రక్షించేందుకు తీర్మానం చేశారు. ఆగష్టు 2023లో కరుణాకర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న నెల రోజులకే సెప్టెంబరులో లోక్ అదాలత్‌లో రాజీ కుదిర్చారు. రవికుమార్, సతీష్ కుమార్‌లు ఇద్దరూ సంతకాలు చేశారు' అని పట్టాభి ఆరోపించారు.

## పెట్టుబడులకు రిలయన్స్ అంగీకారం

### డేటాసెంటర్, సోలార్ పవర్, ఇంటిగ్రేటెడ్ ఫడ్ పార్క్ ఏర్పాటు

### చంద్రబాబు సమక్షంలో రిలయన్స్ అంగీకారం

**విశాఖపట్టణం**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ సంస్థ అంగీకారం తెలిపింది. ఎఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటేడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని ఆ సంస్థ ప్రకటించింది. సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు(వరుస సమావేశాలు నిర్వహించారు. రిలయన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌత్ ఇండియా మెంటార్ మాధవరావుతో సీఎం భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. ఏపీపై నమ్మకం ఉంచి.. భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన ముఖేష్ అంబానీకి సీఎం ధన్యవాదాలు తెలిపారు. 1ఉచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు కూడా రిలయన్స్ ముందుకు వచ్చింది. ప్రపంచంలో అత్యంత అధునాతనమైన ప్రాసెసర్‌లను హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ గిగావాట్ స్థాయి డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో పని చేసేలా ఏఐ-డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. జామ్ నగర్, ఏపీలోని రెండు ఏఐ డేటా సెంటర్లతో ఆసియాలోనే అత్యంత బలమైన ౦ఎ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో రిలయన్స్ డేటా సెంటర్ ఒకటిగా రూపుదిద్దుకోనుంది. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ఈ డేటా సెంటర్ కోసం సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రెటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించడానికి ఆ సంస్థ ముందుకు వచ్చింది. రిలయన్స్ పెడుతున్న ఈ భారీ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

-----

## మా విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వండి

### జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్



**విశాఖపట్నం,**

ఆంధ్రప్రదేశ్ యువత కోసం పర్యావరణ, ఆరోగ్య సంరక్షణ, సస్టెయినబుల్ టూరిజం రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఈ మేరకు ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ జిలాయ్ సాకి, జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రస్తుతం జేమ్స్ కుక్ యూనివర్సిటీ సింగపూర్ క్యాంపస్ ఆగ్నేసియా భారతీయ విద్యార్థులకు సేవలందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో 1057 కి.మీ.ల సువిశాల సముద్రతీరం ఉంది. ఫిషింగ్, ఆక్వాకల్చర్, తీరప్రాంత పర్యావరణ వ్యవస్థ నిర్వహణపై మారిటైమ్, తీర ప్రాంత పరిశోధనలకు ఏపీ వర్సిటీలతో కలసి పనిచేయండి. గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో ట్రోపికల్ వ్యాధులు, ఆరోగ్య సంరక్షణ, పాండమిక్ ప్రిపేర్డ్ నెస్‌పై ఏపీ వర్సిటీలతో కలసి ఉమ్మడి పరిశోధనలు చేపట్టండి. ఆంధప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా టెక్నాలజీ, పాలసీ రిసెర్చికి సహకారం అందించండి. వ్యవసాయ, పట్టణ నీటి అవసరాలకు జలవనరుల నిర్వహణలో నైపుణ్యం కోసం ఏపీతో కలిసి ట్రోఫికల్ వాటర్ రిసెర్చ్ గ్రూప్ ఏర్పాటు చేయాలి' అని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇకపోతే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఏపీ పెవిలియన్‌ను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. పెవిలియన్ మొత్తం కలియ తిరిగి అందులో ఏర్పాటు చేసిన వివిధ సాఫ్ట్ వేర్, ఏఐ ఇంటిగ్రేటెడ్ అప్లికేషన్స్‌ను పరిశీలించారు. నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి లోకేశ్ వెంట కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు ఉన్నారు.

## అమెజాన్ ఫ్రెష్ 270 పట్టణాలకు విస్తరణ

**బెంగళూరు :**

ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తన ఫ్రెష్ సేవలను 270కి పైగా పట్టణాలకు విస్తరించినట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, చిత్తూరు, విజయనగరం, తిరుపతి నగరాలు, తెలంగాణలో కొత్తగా వరంగల్, ఆదిలాబాద్ పట్టణాల్లో తమ సేవలు లభ్యం అవుతున్నాయని ఆ సంస్థ పేర్కొంది. కేవలం రెండు సంవత్సరాల్లో 4.5 రెట్లు ఎక్కువ ప్రదేశాలకు విస్తరించామని వెల్లడించింది. తాజా పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, గృహావసర వస్తుసామాగ్రి, స్థానికంగా ప్రజలు మెచ్చిన వస్తువులతో సహా దైనందిన అవసరాలకు కావలసిన ఉత్పత్తులను లక్షలాది కస్టమర్లకు అందుబాటులోకి తీసుకురావటానికి అమెజాన్ కట్టుబడి ఉందనడానికి ఇది నిదర్శనమని తెలిపింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# బీహార్ ఫలితాలు రాహుల్‌కు గట్టి గుణపాఠం!

బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిచారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసింది ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరాదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికి మించి సర్ తో లాపతా లేని ఓటర్లను తొలగించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపిదే. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌ల్లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌లో, బెంగాల్లో ఉండకుండా చేసేందుకు పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కానీ అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం వాటిని తొలగిస్తే స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల గురించి సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒక్కరు కూడా తమ ఓటు పోయిందని అఫిడవిట్ దాఖలు చేసినా సమీక్షిస్తామని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయినవారితో అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించినా..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగతనంగా ఓటర్లుగా చేరిన వారని తేలిపోయింది. అందుకే రాహుల్ ఓట్ చోరీ ప్రచారం ఫలించలేదు. రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేదు. వంశపారంపర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెలగబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌కు, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే...ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయిక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకంచడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండోదశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందే భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిని ప్రస్తుతించలేకపోయారు. ఎవరు అధికారంలో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కానీ ఇవేవీ తెలియ కుండా బురదజలలే రాజకీయాలను రాహుల్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదా మని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారనే చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడ కుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్‌డిఎ కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ ఎన్నికల్లో తమదే విజయం అంటూ చెప్పుకున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేక పోవడం గమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ



ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ఇవన్నీ కూడా కాంగ్రెస్, రాహుల్ అనుసరించిన జాతి వ్యతిరేక చర్యలుగా ప్రజలు భావించారు. దేశంలో కొత్తనీరు వస్తోంది. వారంతా దేశం ఏ దిశగా పయనిస్తుందో చూస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తున్నారు. ఈ సమయంలో మోడీతో రాహుల్‌ను పోల్చుకున్నప్పుడు వారు తప్పకుండా మోడీవైపు ఉన్నారు. అలాగే లాలూ పరిపాలనా కాలాన్ని, నితీశ్ వ్యవహార శైలిని కూడా గమనిస్తూ వచ్చారు. బీహార్‌లో గత రెండు దశాబ్దాలుగా నితీశ్ కుమార్ ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు. ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ముఖ్యమంత్రి స్థానంలో మాత్రం నితీశ్ కొనసాగుతున్నారు. 2014-2015లో ఒక ఏడాది మినహా గత 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి నితీశ్ తప్పుకోవడం లేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చినా, ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినా నితీశ్ మాత్రం సీఎంగానే కొనసాగుతున్నారు. అయితే ఈసారి నితీశ్ పార్టీ గెలుపు కష్టమని చాలా మంది అంచనా వేశారు. వయస్సు అయిపోయిందన్నారు.. ఈసారి కష్టం అన్నారు. అయినా నితీశ్ మాత్రం ఎన్‌డిఎ ఛత్రం కింద అయితినే విజయం సాధ్యమని నమ్ముకున్నారు. ఎన్నో కలుమత రాజీకాలతో నిండిన బీహార్ రాజకీయాల్లో నితీశ్ తిరుగులేని నేతగా నిలిచారు. సాధారణ కుర్మీ కుటుంబంలో జన్మించిన నితీశ్, చిన్నప్పుడు రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నారు. అయితే 1970ల చివర్లో జేపీ ఉద్యమంతో ప్రజా జీవనంలోకి అడుగుపెట్టిన నితీశ్ రాజకీయ ప్రయాణం ఓ విజయగాథగా మారింది. నితీశ్ ఎదుగుదల ఒక్కరోజులో జరగలేదు. నిశ్శబ్దం, పట్టుదల, కష్టపడి పనిచేయడం.. ఇవే ఆయణ్ని ముందుకు నడిపించాయి. పాత వారిని వదులుకోవడం, కొత్త కూటములు కట్టడం, మళ్లీ పాత వాటిలోకి తిరిగి పోవడం.. నితీశ్ నిర్ణయాలు ఎప్పుడూ ధైర్యంగా, ఊహించని విధంగా సాగాయి. ఎప్పుడు ఏ కూటమిలోకి వెళ్లాలి, ఏ సమయంలో ఏ కూటమి నుంచి బయటికి రావాలి అనేది నితీష్ కుమార్ బాగా అధ్యయనం చేశారని చెప్పొచ్చు. అందుకే ఎన్‌డిఎలో ఉండడం, వెళ్లిపోవడం జరిగింది. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా నితీశ్ అడుగు ముందుకే పడింది. బీహార్ వాసుల జీవితాలను కొంతమేరకు అయినా మెరుగు పరిచిన నాయకుడిగా నితీశ్ మన్ననలు అందుకున్నారు. రాష్ట్రంలో వైద్య, విద్య ప్రమాణాలను మెరుగు పరిచారని పేరు సంపాదించారు. లాలూ హయాంలో మొత్తం కుటుంబపాలన సాగింది. లాలూ లేదంటే రబ్రీ కాదంటే ఇప్పుడు తేజస్వీ వచ్చారు. కాంగ్రెస్‌లో కూడా అదే కనిపిస్తోంది. ఇవన్నీ కూడా బిజెపి బాగా అధ్యయనం చేసి ప్రచారం చేసింది. తగిన వ్యూహం పన్నింది. అందుకే గతం కన్నా మిన్నగా బిజెపి సీట్లను గెలుచుకోగలిగింది. తనకు తిరుగులేదని చాటింది. అన్నింటికి మించి బిజెపి దేశం కోసం పనిచేస్తుందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించదని రుజువు చేసుకుంది. రాహుల్ ఈ ఫలితాలతో అయినా తన వ్యూహం మారిస్తే మంచిది. ఇకపోతే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్ తానే రంగంలోకి దిగి దెబ్బ తిన్నారు. ప్రశాంత్ కిశోర్‌కు వ్యూహాలే తప్ప అమలు చేసేందుకు తగిన ముఖపరిచయం లేదు. అందుకే ఎన్నికల వ్యూహం బెడిసి కొట్టింది. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు, ముఖ్యంగా రాహుల్‌కు గుణపాఠం కావాలి.

# అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

హైదరాబాద్

:సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సమస్యలపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి లేఖ రాశారు. 'మొంథా' తుఫాను, అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. అలానే సోయాబీన్ ఎఫ్ఏక్యూ ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు వచ్చాయి. ఔంఈఇఆ, ఔఅఅఈ సంస్థలకు పంటల నాణ్యత సడలింపు ఆదేశాలు ఇవ్వాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్రంలో 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారని, ఎకరాకు 7.62 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడంతో 14,519 మంది రైతులకు లాభం చేకూరిందని మంత్రి తెలిపారు. కనీస మద్దతు ధర కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు ఔంఈఇఆ, ఔఅఅఈ సంస్థలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పత్తి కొనుగోళ్లలో ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి అనేది రైతులకు నష్టం చేకూరుస్తుందని, ఆ పరిమితిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి తేమ శాతం సడలించి, ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని కేంద్రానికి సూచించారు. పత్తి మొక్కజొన్న, సోయాబీన్ రైతులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

# సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

**ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ**

**మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్**

**సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం**

న్యూఢిల్లీ,

తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్డ్డారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా

హైదరాబాద్,

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో ఇంతకుముందే ఇదే విధానాన్ని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు.

# ఎర్రకోట ఘటన వెనక నిప్పలాంటి నిజాలు

**32 కార్లతో వరుస పేలుళ్ల కోసంరెడీ అయిన ముష్కరులు**

**డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలన్న భారీ స్కెచ్**

**దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర కోణాలు**

న్యూఢిల్లీ,

:దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా కారు హర్యానాలోని ఫరీదాబాద్( ఈజీసతిటజీశిజీట)లోని అల్-ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది. మరోవైపు ఈ 32 కార్ల ద్వారా నాలుగు వేర్వేరు లొకేషన్లలో దాడులకు వినియోగించాలని మొత్తం ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులు ప్రణాళిక వేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు. ఈ దాడుల కోసం అవసరం అయ్యే పేలుడు పదార్థాల కొనుగోలుకు వైట్‌కాలర్ డాక్టర్లు నిధులు సమకూర్చారని పేర్కొన్నారు. నిందితులు సుమారు రూ. 26 లక్షల నిధిని సేకరించినట్లు సమాచారం. ఈ నిధులను పోగు చేసిన అనుమానితుల్లో డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఉన్నారని అధికారులు గుర్తించారు. ఈ నిధులను ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేందుకు ప్రధానంగా డాక్టర్ ఉమర్ నబీ ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఉన్నత విద్యావంతులు, వైట్‌కాలర్ ఉద్యోగులు ఉగ్ర కుట్రలో భాగం కావడాన్ని కేంద్ర ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి.

# డాక్టర్ షాహీన్ వ్యవహారంపై కుటుంబం ఆశ్చర్యం

**ఇంతకాలం తమకు ఎలాంటి అనుమానం లేదన్న తండ్రి**

**కుటుంబం లక్నోలో ఉంటుండగా పోలీసుల విచారణ**

**ఆమె గురించి తనకు పెద్దగా తెలియదన్న మాజీ భర్త**

న్యూఢిల్లీ,

ఢిల్లీ పేలుళ్ల ఘటనకు కారణమైన కీలక నిందితుల్లో ఒకరైన డాక్టర్ షాహీన్ పట్ల ఆమె కుటుంబ సభ్యులు మాట్లాడిన తీరు విస్మయం వ్యక్తం చేస్తోంది. షాహీన్‌కు ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే విషయాన్ని నమ్మలేకపోతున్నామని.. కనీసం అలాంటి సంఘటనకు సంబంధించిన ఆనవాళ్లు కూడా తెలియవని ఆమె కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ప్రస్తుతం తాము లక్నోలోని దాలిగంజ్ ప్రాంతంలోని ఓ ఇరుకైన సందులో నివాసముంటున్నామని, తాముండే ప్రాంతానికి ఢిల్లీకి సుమారు 550 కిలోమీటర్ల దూరం ఉంటుందని షాహీన్ తండ్రి సయ్యద్ అహ్మద్ అన్సారీ అన్నారు. ఢిల్లీలో జరిగిన పేలుడు కేసులో షాహీన్‌కు సంబంధముందని, జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాద సంస్థతో కలిసి పనిచేస్తోందనే ఆరోపణలపై ఆమె అరెస్ట్ కావడం కలిచివేస్తోందని వాపోయారు. ఎలాంటి అనుమానాలు తమకు లేవని అన్నారు.. ఆమె ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తుందని విని షాక్ తిన్నా. ఇటీవలే అనగా దాదాపు నెల క్రితం నేను ఆమెతో మాట్లాడాను. ఆమె అలహాబాద్‌లో వైద్య విద్య పూర్తి చేసి, ఫరీదాబాద్‌లో పనిచేస్తోందని అన్సారీ తెలిపారు. షాహీన్ సోదరుడు మహమ్మద్ షోయబ్ మాట్లాడుతూ.. 'షాహీన్‌కు ఉగ్రవాదులతో సంబంధాలున్నాయంటే నమ్మలేకపోతున్నాం. ఆమె ఢిల్లీలో అరెస్టయ్యాక.. ఇటీవల పోలీసులు, భద్రతా దళ సిబ్బంది మా ఇంటికి వచ్చారు. వారు నాతో సహా మా కుటుంబంలో ఎవ్వరినీ ఇబ్బందులకు గురిచేయలేదు. గత నాలుగేళ్లుగా షాహీన్ మాకు దూరంగా ఉంటోంది. కానీ ఆమె పిల్లలతో మా అమ్మానాన్నలు అప్పుడప్పుడూ మాట్లాడుతుండేవారు. లఖ్‌నవూలోని ఐఐఎం రోడ్డులో షాహీన్‌కు ఓ ఇల్లుందని తెలుసు. మేమెప్పుడూ అక్కడికి వెళ్లలేదు. కనీసం అదెక్కడుందో, ఎలా ఉందో కూడా మాకు తెలీదు. మెడిసిన్ చదివేటప్పుడు ఆమె ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడినట్టు కూడా అనిపించలేదు. అలాంటిది ఆమెకు ఉగ్రవాదులతో లింకులు ఉన్నాయంటే ఇప్పటికీ నమ్మలేక పోతున్నాం.' అని వివరించారు. ఢిల్లీ పేలుడు ఘటన తర్వాత కాన్పూర్‌లో ఆప్తమాలజిస్ట్‌గా పనిచేస్తున్న షాహీన్ మాజీ భర్త డా.జాఫర్ హయత్‌ను పోలీసులు విచారించారు. 'షాహీన్ అరెస్టైన విషయం నాకూ మంగళవారమే తెలిసింది. మేమిద్దరం విడివిడిగా మెడిసిన్ పూర్తిచేశాం. నేను ఆమెకు సీనియర్‌ని. 2003లో మాకు పెళ్లయింది. ఇద్దరు పిల్లలున్నారు. 2012లో మేం విడాకులు తీస్కున్నాం. అయితే మా మధ్య ఎప్పుడూ గొడవలు రాలేదు. విడాకుల తర్వాత ఆమెతో నేనెప్పుడూ మాట్లాడలేదు. అసలు ఆమె పెళ్లిళ్లలో తప్ప ఎప్పుడూ కనీసం బురఖా కూడా ధరించేది కాదు. అలాంటిది ఆమెకు ఉగ్రవాద కార్యకలాపాలతో ప్రమేయం ఉందంటే నమ్మలేకపోతున్నాను.' అని హయత్ చెప్పారు. షాహీన్.. అప్పట్లో విదేశాల్లో స్థిరపడాలని తరచూ అంటుండేదని ఆయన తెలిపారు. అయితే.. ఆమె భారత్‌లోనే ఉన్నట్టు ఇటీవలే తెలిసిందన్నారు. వైద్యురాలైన షాహీన్ గురించి విచారణ చేపట్టిన దర్యాప్తు బృందం పలు విషయాలు వెల్లడించింది. 2013లో జీవీఎస్ఎమ్ మెడికల్ కాలేజీ నుంచి ఆమె ఎలాంటి సమాచారం లేకుండా అదృశ్యమైందని, ఫలితంగా కాలేజీ యాజమాన్యం ఆమెను తొలగించినట్టు తెలిపింది. అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయంలో చేరాక.. ఆమెకు డా.ము జామ్మిల్ గనైతో పాటు ప్రస్తుతం అరెస్టైన మరో ఇద్దరు వైద్యుల తో పరిచయం ఏర్పడిందని అధికారుల దర్యాప్తులో తేలింది.

# పేలుడు ఘటనలో 13కు చేరిన మృతుల సంఖ్య

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీలో పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మరణించారు. దీంతో పేలుడు ఘటనలో మరణించిన వారి సంఖ్య 13కి పెరిగింది. సోమవారం సాయంత్రం ఢిల్లీలోని చారిత్రక కట్టడం ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. సాయంత్రం 7 గంటల సమయంలో భారీ శబ్దంతో పేలుడు జరిగింది. ఈ ఘటనలో అక్కడికక్కడే తొమ్మిది మంది మరణించారు. మరో 20 మంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరుసటి రోజు ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. ఇప్పుడు మరో వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మిగతావారికి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది.

# ఇళ్ల పథకంలో క్రెడిట్ చోరీ స్కీమ్

**18 నెలల కాలంలో ఒక్క గజం కేటాయింపు ఏదీ**

**ఎక్స్ వేదికగా వైకాపా నేత జగన్ విమర్శలు**

,నవంబర్ :ఏపీ సిఎం చంద్రబాబు కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుందని వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించలేదని, ఒక్క సెంటు స్థలం కూడా ఎవరికీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇళ్ళ కోసం ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని, ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూపిస్తూ 'ఇళ్లన్నీ మేమే కట్టేశాం' అంటూ పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' హేయంగా ఉందని పేర్కొన్నారు. తాము ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా చంద్రబాబు ప్రభుత్వం ఇవ్వలేదని, ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించ లేదని తెలిపారు. ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు తమ హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవేనని జగన్ పేర్కొన్నారు. మరో 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకూ గత ప్రభుత్వ హయాంలోనే కట్టించినవేనని తెలిపారు. ఇవికాక అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లలో ఒకేరోజు గృహప్రవేశాలతో గత ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, ఇన్ని వాస్తవాలు కళ్ళముందే ఉన్నా? అసలు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఏమీ చేయనట్టుగా, అన్నీ ఈ ప్రభుత్వమే చేసినట్టుగా పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తున్న చంద్రబాబు క్రెడిట్ చోరీ స్కీం చాలా హేయమని జగన్ ఆగ్రహించారు.మా హయాంలో 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల ఇళ్ల పట్టాలను అక్కచె÷-లలెమ్మలకు ఇచ్చి, వారి పేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించాం. 21.75 లక్షల ఇళ్లను శాంక్షన్ చేయించి?కోవిడ్‌లాంటి మహమ్మారి ద్వారా తలెత్తిన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ 9 లక్షలకుపైగా ఇళ్లను మా హయాంలోనే పూర్తిచేసినా, అన్నీ మీరే చేశారన్నట్టుగా మీరు చెప్పడమే కాకుండా, మీ ఎల్లోమీడియా ద్వారా ప్రచారం చేయించుకుని, ఆ క్రెడిట్ కొట్టేయాలనుకుంటున్న మీ స్కీం చాలా హేయం అంటూ విమర్శలు గుప్పించారు.

# దేశవ్యాప్తంగా ఉల్లి రైతులకు కన్నీరు

న్యూఢిల్లీ

దేశవ్యాప్తంగా ఉల్లి పంట పండించిన అన్నదాతలు బోరున విలపిస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు, కొనడానికి అధికధరలు వెచ్చించి ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఎపిలో కర్నూలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం హడావిడి చేసినా రైతులకు ఒరిగిందేమీ లేదు. చాలా చోట్ల రైతులు ఉల్లి పంటను మార్కెట్‌కు తీసుకెళ్లితే రవాణా ఖర్చులు కూడా రావడం లేదని, పొలాల్లోనే వాటిని వదిలేస్తున్నారు. కొన్ని మాసాల నుంచే అక్కడి రైతులు మద్దతు ధర కోసం వివిధ రూపాల్లో పోరాడుతూనేవుంది. హైదరాబాద్ లాంటి పట్టణాల్లో కిలో ఉల్లి మాత్రం 30కి పైనే అమ్ముతున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఇప్పటికే పాత ఉల్లి పంట నిల్వలు ఉండగా..ఇప్పుడు కొత్త పంట కూడా మార్కెట్‌లోకి రావడం, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాలకు ఎగుమతులు నిలిపివేయడం వంటి కారణాల మూలాన ధరలు అమాంతం పడిపోయాయి. మంగళవారం కిలో రూ.2కు పడిపోయిన ధరలు బుధవారం రూ.1 కంటే దిగువకు పడిపోయాయి. కనీసం రవాణా ఛార్జీలు కూడా దక్కకపోవడంతో రైతు మార్కెట్‌లోనే కంటతడి పెడుతున్నారు. ఉల్లి ప్రధాన మార్కెట్లలో ఒక్కటైన మధ్యప్రదేశ్‌లోని మాల్వా ప్రాంతంలో మంగళవారం కిలో ఉల్లి ధర రూ.2గా ఉంది. బుధవారం మరో ప్రధానమార్కెట్ అయిన మంద్‌సౌర్‌లో కిలో ఉల్లి ధర రూ.1కి, అంతకంటే దిగువకు పడిపోయింది. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. మాల్వాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక రాజస్థాన్‌లోని అల్వార్‌లోనూ ఉల్లి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అక్కడ కూడా కిలో ఉల్లి రూ.1 నుంచి రూ.5 మధ్యనే పలుకుతోంది. నాణ్యత మరీ అధికంగా ఉంటే కిలో రూ.8 చొప్పున కొంటున్నారు. ఇక ఆసియాలోనే అతిపెద్ద ఉల్లి పాయల మార్కెట్‌గా పేరొందిన మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంలోనూ ఉల్లి రైతు గోడు అంతాఇంత కాదు. ÷రిత్త, పాత ఉల్లిపాయల నిల్వలు ఒకేసారి మార్కెట్‌లోకి వచ్చిన నేపథ్యంలోనే ఉల్లి పాయల ధరలు పడిపోయినట్లు ప్రకటించి రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని బిజెపి నేతృత్వ డబుల్ ఇంజిన్ సర్కార్లు చేతులు దులిపేసుకుంటున్నాయి. అన్నదాతలకు కనీస మద్దతు కూడా ఇవ్వకుండా పరిహాసమాడు తున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఉల్లి పంటకు మద్దతు ధర కల్పించి..ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసినా..డబుల్ ఇంజిన్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరి స్తోంది. దాదాపు ఆరు నెలలుగా తమ ఉత్పత్తులను నిల్వ చేసినప్పటికీ.. సరైన ధర లభించడం లేదని, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. వెల్లుల్లి ధరలు కూడా భారీ స్థాయిలో పడిపోవడంతో అక్కడి రైతన్నలు ఆక్రందనకు గురౌతున్నారు. వాతావరణ పరిస్థితులు, నిల్వ చేయడానికి అవసరమైన గోడాన్లు లేకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం వెరసి ఉల్లి పంట సాగు చేసే రైతన్నలను సంక్షోభంలోకి నెట్టేశాయని మహారాష్ట్ర స్టేట్ ఆనియన్ ప్రొడ్యూసర్స్ ఫార్మర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు భరత్ డిఘోలే అన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఐపిఎల్ వేలంపై ఉత్కంఠకు తెర

### అబుదాబి వేదికగా డిసెంబర్ 16న వేలం

**న్యూఢిల్లీ,**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రిటెన్షన్ గడువుకు ముందే వేలం తేదీ, వేదికలు ఖరారయ్యాయి. ఊహించినట్టుగానే ఈసారి కూడా గల్ఫ్ దేశంలోనే యాక్షన్‌కు ఐపీఎల్ పాలక మండలి ఆమోదం తెలిపింది. గత రెండు సీజన్లకు విదేశాల్లోనే వేలం





పాట నిర్వహించారు. ఈసారి కూడా అదే ఆనవాయితీని కొనసాగించింది ఐపీఎల్ కార్యవర్గం. ఫ్రాంచైజీ యజమానులు సైతం ఓకే అనడంతో అబుదాబీలో డిసెంబర్ 16వ తేదిన క్రికెటర్లపై నోట్ల వర్షం కురువనుంది. పదిహేడో సీజన్ వేలం దుబాయ్‌లో, 18వ సీజన్ మెగా వేలం సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో జరిగాయి. 19వ సీజన్ మినీ వేలం అబుధాబీలో నిర్వహిస్తారనే వార్తలు వినిపించాయి. ఇదే వేదికను ఖరారు చేసిన విషయాన్నిముందుగానే ఫ్రాంచైజీ యజమానులకు నిర్వాహకులు చెప్పారు. అయితే.. ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ లేదా బీసీసీఐ అధికారికంగా ప్రకటన చేయడమే తరువాయి అనుకుంటుండా.. డేట్, వెన్యూ ఫిక్స్ అనే వార్త వచ్చేసింది. నవంబర్ 15 సాయంత్ర వరకూ రిటెన్షన్ జాబితాను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంది. ఐపీఎల్ వేలం తేదీ రావడంతో రికార్డు ధర పలికేదుఎవరు? ఏ జట్టు ఎవరిని కొటుంది? ఎవరిని వదిలేస్తుంది? అనే చర్చలు జోరందుకోనున్నాయి. ప్రతిభావంతులపై కోట్లు కుమ్మరించేందుకు ఫ్రాంచైజీలు కసరత్తు షురూ చేయనున్నాయి. గత సీజన్‌లో రిషభ్ పంత్ (ఖీతిబరజీశిర ఖజీనిబి) రూ.27 కోట్లతో అత్యధిక ధర పలుకగా.. శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో నిలిచాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్, అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ కొనగా.. వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ అట్టిపెట్టుకుంది. ఈసారి వెంకటేశ్‌ను కోల్‌కతా వదులుకోవడం ఖాయమని తెలుస్తోంది. అలానే.. పలువురు స్టార్ ఆటగాళ్లు కూడా వేలంలోకి వచ్చే అవకాశముంది.

# కెకెఆర్ అసిస్టెంట్ కోచ్‌గా షేన్ వాట్సన్

### జట్టుతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి

**కోల్‌కతా**

ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు షేన్ వాట్సన్‌ను కేకేఆర్ జట్టులోకి తీసుకుంది. మాజీ ఆల్‌రౌండర్ కేకేఆర్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తాడని గురువారం వెల్లడించింది. ఆస్ట్రేలియా తరఫున 59 టెస్టులు, 190 వన్డేలు, 58 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడిన వాట్సన్.. ఇంటర్నేషనల్ కెరీర్‌లో 10వేలకుపైగా పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 280 కంటే ఎక్కువ వికెట్ల పడగొట్టాడు. వాట్సన్ 2007, 2015లో ప్రపంచకప్ గెలిచి ఆస్ట్రేలియా జట్టులో కీలకపాత్ర పోషించాడు. 2008 నుంచి 2020 వరకు ఐపీఎల్‌లో పలు జట్లకు ప్రాతినిథ్యం



వహించాడు. ఐపీఎల్‌లో 145 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక వాట్సన్ ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌లో కోచ్, మెటర్ పాత్రలు పోషించాడు. కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా అవతారమెత్తిన వాట్సన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేకేఆర్ కోచింగ్ గ్రూప్, ప్లేయర్స్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. కోల్‌కతాకు మరో టైటిల్‌ను తీసుకువచ్చేందుకు తాను ఎదురుచూస్తున్నానని చెప్పాడు. కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ మాట్లాడుతూ వాట్సన్‌ను కేకేఆర్ ఫ్యామిలీలోకి స్వాగతించడానికి సంతోషిస్తున్నామన్నారు. ఆటగాడిగా, కోచ్‌గా అతనికున్న అనుభవం జట్టుకు ఎంతో దోహదపడుతుందని చెప్పాడు. అభిషేక్ నాయర్‌ను కేకేఆర్ ఇటీవల హెడ్‌కోచ్‌గా నియమించింది. ముంబయి మాజీ ఆల్ రౌండర్ అయిన నాయర్‌కు కేకేఆర్‌తో చాలా రోజులుగా అనుబంధం ఉన్నది. అయితే, ఐపీఎల్ 2025లో జట్టు ప్రదర్శన పేలవంగా ఉండగా.. కేకేఆర్ జట్టును బలోపేతం చేయాలని భావిస్తుంది. కేకేఆర్ గత సీజన్‌లో ఆడిన 14 లీగ్ మ్యాచుల్లో కేవలం ఐదింట్లో గెలిచింది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది.



# టెస్ట్ ఫార్మాట్ అంటేనూ ఇష్టం

### మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్

చెన్నై,నవంబర్13(ఆర్ఎన్ఎ): తొలిసారిగా.. మహిళల వన్డే ప్రపంచకప్‌ను టీమ్‌ఇండియా ఇటీవలే సొంతం చేసుకున్నది. విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహించింది.ఈ నేపథ్యంలో హర్మన్‌ప్రీత్ కౌర్‌ను చెన్నైలోని ఓ స్కూలు యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు ఆమెతో కాసేపు ముచ్చటించారు. ఈ క్రమంలో వారు ఆమెను 'విరాట్ కోహ్లీ .. ఎంఎస్ ధోని .. వీరిలో మీ ఫేవరెట్ ఎవరు?' అని ప్రశ్నించారు. దానికి ఆమె 'ఎంఎస్ ధోని నా ఫేవరెట్ క్రికెటర్' అని బదులిచ్చింది. అలాగే తనకు




టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ స్ఫూర్తిదాయకమని వెల్లడించింది. 'ఏ ఫార్మాట్ క్రికెట్ అంటే ఇష్టం?' అని విద్యార్థులు మరో ప్రశ్న సంధించారు. 'నాకు టెస్ట్ ఫార్మాట్ అంటే ఇష్టం' అని హర్మన్ సమధానమిచ్చింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జీవితంలో ఎదగడానికి, బాలికలు కష్టపడాలని సూచించింది. ఉమెన్స్ క్రికెట్ పురోగతిపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. 'ప్రస్తుతం ప్రజలు క్రికెట్ గురించే మాట్లాడుతున్నారు. వారు మహిళల క్రికెట్, పురుషుల క్రికెట్ అంటూ.. లింగభేదం చూపించడం లేదు. ఇది ఎంతో ఆనందదాయకమైన పరిణామం. అలాగే క్రికెట్ చూస్తున్నవారి సంఖ్య కూడా పెరుగుతోంది. స్టేడియాలు కూడా జనాలతో నిండిపోతున్నాయి. ఇది గర్వించదగ్గ విషయం' అని హర్మన్ ప్రీత్‌కౌర్ ఆనందం వ్యక్తంచేశారు. మహిళల వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై టీమ్‌ఇండియా 52 పరుగులతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో షెఫాలీవర్మ అటు బ్యాట్‌తోనూ, ఇటు బాల్‌తోనూ రాణించింది. బ్యాటింగ్‌లో 78 బంతుల్లో 87 పరుగులు చేసిన ఆమె, బౌలింగ్‌లో కీలకమైన సమయంలో 2 వికెట్లు తీసి టీమ్‌ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించింది. అనూహ్యంగా షెఫాలీ వర్మను బౌలింగ్‌కు దింపిన హర్మన్ ప్రీత్ కౌర్.. కెప్టెన్సీలో తన అభిమాన క్రికెటర్ ఎంఎస్ ధోని బాటలోనే నడిచి ప్రత్యర్థులను విస్మయానికి గురి చేసింది. ఈ టోర్నీలో హర్మన్ అటు బ్యాటర్‌గానూ, ఇటు కెప్టెన్‌గానూ రాణించింది.

# కోల్‌కతా వేదికగా దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్

### సత్తా చాటుతామన్న స్పిన్నర్ కేశవమహారాజ్

**న్యూఢిల్లీ,**

ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. ఇందులోభాగంగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. కోల్‌కతా వేదికగా భారత్, దక్షిణాఫ్రికాల మధ్య తొలి టెస్ట్ నవంబర్ 14న, గువాహటి వేదికగా రెండో టెస్ట్ నవంబర్ 22న ప్రారంభం కానున్నాయి. దక్షిణాఫ్రికా గత 15 సంవత్సరాలుగా భారత గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవలేదు. ఇటీవల ఆ జట్టు పాకిస్థాన్‌లో పర్యటించింది. టెస్ట్ సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకుంది. ఈనేపథ్యంలో భారత్‌లో ఎలాగైనా సత్తా చాటాలని సౌతాఫ్రికా ఉవ్విళ్లూరుతోందని, ఆ జట్టు కీలక స్పిన్నర్ కేశవ్ మహరాజ్ అంటున్నాడు. 'భారత్‌లో భారత్‌ను ఓడించాలని మేమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. మాకు తెలుసు.. ఈ టూర్ చాలా కఠినమైనదని. భారత్‌లో ఆడటం మాకు పెద్ద పరీక్షే. అయినా మమ్మల్ని మేం నిరూపించుకోవడానికి ఇదో అద్భుత అవకాశం.




పాకిస్థాన్‌లో ఉన్నట్లుగా ఇక్కడ పూర్తి స్పిన్ ఫ్రెండ్లీ పిచ్ ఉంటుందని నేను అనుకోవడం లేదు. భారత్‌లో మంచి పిచ్‌లుంటాయి. ఆట సాగుతున్నకొద్దీ వాటి స్వభావాలు మారుతుండొచ్చు' అని కేశవ్ మహరాజ్ అన్నాడు. 'వెస్టిండీస్ సిరీస్‌లో కూడా మంచి పిచ్‌ల మీదే మ్యాచ్‌లు జరిగాయి. ఆట నాలుగు నుంచి అయిదు రోజుల వరకు సాగింది. అలాగే టీమ్‌ఇండియా అద్భుతమైన జట్టు. వారు క్రికెట్‌లో ఎంతో దూరం ప్రయాణించారు. వెస్టిండీస్ సిరీస్‌ను చూసి.. ఇప్పుడు కూడా మంచి పిచ్‌లే ఉంటాయనుకుంటున్నా' అని అతడు ఆశాభావం వ్యక్తంచేశాడు. 'అలాగే మేం పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్ట్ స్ఫూర్తితో భారత్‌లో అడుగుపెట్టాం. టాస్‌తో సంబంధం లేకుండా మేం విజయం కోసం పోరాడాం. గత డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎలాంటి పోరాటపటిమ కనబరిచామో.. ఇప్పుడు కూడా అదే తోవలో ముందుకుసాగుతున్నాం' అని కేశవ్ మహరాజ్ పేర్కొన్నాడు.

# కోచ్‌లు అప్‌డేట్ కావాలి: గౌతమ్ గంభీర్

ఓపెనర్లు మినహా బ్యాటింగ్ ఆర్డర్‌కు అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. టీ20ల్లో ఎన్ని పరుగులు చేశామనేది ముఖ్యం కాదని, ఎంత ప్రభావం చూపించామనేదే కీలకమని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ విజయం నేపథ్యంలో గంభీర్.. బీసీసీఐ టీవీతో మాట్లాడాడు. ప్రపంచకప్‌కు మూడు నెలల సమయం మాత్రమే ఉందని ఆటగాళ్లంతా సిద్ధంగా ఉండాలని సూచించాడు. కాలంతో పాటు టీ20 క్రికెట్ కూడా మారుతుందని, కోచ్‌లు కూడా అప్‌డేట్ కావాలని అభిప్రాయపడ్డాడు.'శ్రీలంకలో నేను హెడ్ కోచ్‌గా బాధ్యతల చేపట్టిన తొలి రోజు నుంచి ఇప్పటి వరకు ఒకే ఐడియాలజీతో ఉన్నాను.



ఈ విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఓపెనర్లను మినహాయిస్తే.. బ్యాటింగ్ ఆర్డర్‌కు అంతగా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదు. ఓపెనర్లు మినహా మిగతా బ్యాటింగ్ లైనప్‌లో మార్పులు ఉంటాయి. ఎందుకంటే టీ20 క్రికెట్‌లో పరుగులు ఎన్ని చేశామనేది ముఖ్యం కాదు. ఎంత ప్రభావం చూపించామనేదే కీలకం.జనాలు కొన్నిసార్లు పరుగులు, ప్రభావాన్ని వేర్వేరుగా చూడలేరు. తప్పుగా లెక్కిస్తారు. టీ20ల్లో ఫలితం మనం చూపించే ప్రభావంపైనే ఆధారపడి ఉంటుంది. 120 బంతుల గేమ్‌లో ప్రతీ బంతిపై అత్యంత ప్రభావాన్ని చూపించాలి. అందుకే మేం తొలి రోజు నుంచే అందుకు తగిన బ్యాటింగ్ ఆర్డర్‌ను ఎంచుకున్నాం. ఈ ఆటను కూడా మేం అదే విధంగా ఆడాలనుకుంటున్నాం.టీ20ల్లో మేం సగటు, స్ట్రైక్‌రేట్‌ల గురించి ఆలోచిస్తూ ఆడాలనుకోవడం లేదు. ఏ పరిస్థితిలో ఏ ఆటగాడు ఎంత ప్రభావం చూపగలడనే దాని గురించే



మేం ఆలోచిస్తున్నాం. ఇది ఈ జట్టుకు చాలా ముఖ్యమైనది. నా అభిప్రాయం ప్రకారం కాలంతో పాటు టీ20 క్రికెట్ మారుతుంది. కోచ్‌లు మారకపోతే ఆటలో వెనుకబడిపోతాం. టీ20 క్రికెట్‌లో మేం కాలానికి ముందే ఉండాలనుకుంటున్నాం. మా కుర్రాళ్లు ఈ ఆలోచనకు బాగా అలవాటు పడ్డారు. వారు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు.భారత జట్టులో అద్భుతమైన ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఈ రకమైన స్పిన్ ఆల్‌రౌండర్ల లగ్జరీ ఏ జట్లకు ఉంది. విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు పేస్ ఆల్‌రౌండర్ల లగ్జరీ మనకు దొరకదు. కానీ విదేశీ జట్లు మన దేశానికి వచ్చినప్పుడు అక్షర్, వాషింగ్టన్ సుందర్ వంటి ఆటగాళ్లు కీలకంగా మారుతారు. వారు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగలరు. కేవలం బ్యాటర్‌గా కూడా జట్టులో కొనసాగగలరు. ఇది జట్టుకు కలిసొచ్చే అంశం. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్‌లో ఈ ఇద్దరూ చాలా కీలకమవుతారు. వారికి ఉన్న నైపుణ్యాలతో ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించగలరు. ఈ కారణంతోనే వాషింగ్టన్ సుందర్‌కు గత 7-8 నెలలుగా జట్టులో అవకాశం ఇవ్వడం జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఐదో స్థానంలో అక్షర్ పటేల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. బౌలింగ్‌లోనూ రాణించగలడు. పవర్ ప్లే, మిడిల్ ఓవర్లలో కూడా బౌలింగ్ చేస్తాడు. బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉండటం ఎప్పుడూ మంచిదే. గతంలో చాలా సార్లు ఆరో బౌలింగ్ ఆప్షన్ గురించి ఎక్కువ చర్చ జరిగేది. కానీ ఇప్పుడు మాకు 7-8 బౌలింగ్ ఆప్షన్స్ ఉన్నాయి. ఇలాంటి ప్లేయర్లు ఉండటం జట్టుకు మంచిది. వారి సంఖ్య పెరుగుతూ ఉంటే భారత క్రికెట్‌కు తిరుగుండదు.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు.

# సౌతాఫ్రికాతో అనధికార వన్డే

### భారత్ ముందు 286 పరుగుల లక్ష్యం

రాజ్‌కోట్,నవంబర్13(ఆర్ఎన్ఎ): దక్షిణాఫ్రికా ఏ జట్టుతో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మొదటి అనధికార వన్డేలో భారత్ ఇన్నింగ్స్ కొనసాగుతోంది. 286 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భారత్-ఏ 10 ఓవర్లు ముగిసే సరికి ఒక వికెట్ కోల్పోయి.. 64 పరుగులు చేసింది. ఫోర్టన్ బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించి అభిషేక్ శర్మ (33; 32 బంతుల్లో 5÷-ఖ4) పెవిలియన్‌కు చేరాడు. రుతురాజ్ గైక్వాడ్ (31), రియాన్ పరాగ్ (0) ఇన్నింగ్స్ నిర్మిస్తున్నారు. భారత్-ఏ జట్టుతో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న అనధికార వన్డేలో దక్షిణాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 285 పరుగులు చేసింది. డెలానో (90; 105 బంతుల్లో 10÷-ఖ4,1÷-ఖ6) డియాన్ ఫారెస్టర్ (77; 83 బంతుల్లో 4÷-ఖ4,4÷-ఖ6), ఫోర్టన్ (59; 56 బంతుల్లో 8÷-ఖ4) అర్ధశతకాలు సాధించారు. మ్యాచ్ ప్రారంభంలో టాప్ ఆర్డర్‌ను భారత్ బౌలర్లు కుప్పకూల్చారు. కేవలం 11.2 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టారు. అప్పటికి దక్షిణాఫ్రికా స్కోరు 53 పరుగులు మాత్రమే. అయితే డయాన్, డెలానో, బ్జోర్న్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. దీంతో ఆ జట్టు మంచి స్కోరే చేసింది. భారత్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా చెరో 2 వికెట్లు పడగొట్టగా.. ప్రసిద్ధ్ కృష్ణ, నిషాంత్, రియాన్ పరాగ్, నీతశ్ రెడ్డి తలో వికెట్ తీశారు.

# ఏరియా ఆసుపత్రిలో దారుణం.!



### 17 మంది చిన్నారులకు అస్వస్థత
### ఐసీయూకు తరలింపు
### ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే చిన్నారుల్లో పరిస్థితి విషమం
### డ్యూటీ డాక్టర్, సిబ్బంది నిర్లక్ష్యంపై ఆరోపణలు,
### పిల్లల తల్లిదండ్రుల్లో ఆందోళన
### ప్రస్తుతానికి సేఫ్ గానే ఉన్న చిన్నారులు
### ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, డిసిహెచ్ఎస్

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం రాత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా జరిగిన సంఘటన కలకలం రేపింది. వైరల్ ఫీవర్ తో పిల్లల వార్డులో చేరి చికిత్స పొందుతున్న 17 మంది చిన్నారులకు సిబ్బంది గ్లూకోస్, ఇంజక్షన్లు వేసిన కొద్ది సేపటికే పరిస్థితి విషమించింది. చిన్నారులు ఒక్కసారిగా చలి జ్వరం, వాంతులు, విరోచనాలతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. కొందరు చిన్నారులు వణుకుతూ తీవ్ర ఇబ్బందులు పడ్డట్టు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పరిస్థితి తీవ్రమవడంతో పిల్లల వార్డులో ఉన్న డాక్టర్లు వెంటనే అప్రమత్తమయ్యారు. ఒకేసారి 17 మంది పిల్లలు అస్వస్థతకు గురవ్వడం నేపథ్యంలో వైద్య బృందం అత్యవసర చర్యలు చేపట్టింది. చిన్నారులను వెంటనే పిల్లలను ఐసీయూకు తరలించి చికిత్స అందించారు. వారి పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. కాగా ఈ ఘటనతో చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

### కొద్ది నిమిషాల్లోనే...

పిల్లలకు ఇంజక్షన్ ఇచ్చిన కొన్ని నిమిషాల్లోనే పరిస్థితి మారిపోయింది. ఇది స్పష్టమైన నిర్లక్ష్యం అని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సిబ్బంది అందించిన మందులు గడువు ముగిసినవా.? లేక డోసింగ్ లో తప్పిదమా.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తక్షణమే బాధ్యులైన డ్యూటీ డాక్టర్, నర్సింగ్ స్టాఫ్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అస్పత్రిలో భద్రతా ప్రమాణాలు, ఔషధాల నిర్వహణ, పిల్లల వార్డులో ప్రోటోకాల్స్ పాటిస్తున్నారా? అనే అంశాలపై ఆరోగ్య శాఖ దర్యాప్తు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడంతో స్థానిక ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తింది.

### నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు...



వైద్యం వికటించిన ఘటనతో ఆసుపత్రి ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తమ పిల్లలకు సరైన వైద్యం అందించడంలో డ్యూటీ డాక్టర్, ఇతర సిబ్బంది ఘోరంగా నిర్లక్ష్యం వహించారని చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. డాక్టర్ చేసే పని నర్సులు.. నర్సులు చేసే పని పేషెంట్ కేర్ టేకర్లు చేస్తున్నారని, ఆసుపత్రిలో అసలు ఎవరికీ సమయపాలన లేదు.. వారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతలేని మందులు ఇవ్వడం లేదా చికిత్సలో లోపం వల్లే ఇలా జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్యూటీ డాక్టర్, సిబ్బంది పై ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనకు కారణమైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని తల్లిదండ్రులు, స్థానికులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి, తమ పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు.

అందరూ బాగున్నారు..

### డాక్టర్ మాత్రు నాయక్ (డిసిహెచ్ఎస్ నల్గొండ)

వైరల్ ఫీవర్ తో చిన్నారులు ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. అడ్మిట్ అయిన వారిలో ఏడుగురికి ఏమి కాలేదు. మిగతా వారు సమస్య ఉందని కంప్లైంట్ చేశారు. స్టాఫ్ నర్స్ ట్రీట్మెంట్ ఇచ్చింది. అడ్మిట్ అయిన వారిలో 12 మంది దాకా బయటికి వెళ్లిపోయారు. ఇబ్బందిగా ఉందని తిరిగి మళ్ళీ ఆసుపత్రికి వచ్చారు. రాత్రి 12 నుండి 1:00 వరకు ఇద్దరు పీడియాట్రిషన్లు, ఇద్దరు సూపరింటెండెంట్ లు, ఇద్దరు డ్యూటీ డాక్టర్లు ల తో పూర్తి పర్యవేక్షణతో ట్రీట్మెంట్ అందించారు. ప్రస్తుతం అందరూ బాగున్నారు. రిజైండర్ ను సెక్రెటరీ కి పంపించాము. జిల్లా అధనపు కలెక్టర్ కూడా ఆస్పత్రిని సందర్శించారు.

### రిపోర్టు ఆధారంగా చర్యలు...

నారాయణ అమిత్ ( స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నల్లగొండ)

ఆస్పత్రి సిబ్బంది ప్రాంప్ట్ గానే రెస్పాండ్ అయ్యారు. వైరల్ ఫీవర్ కు సంబంధించి ఇంజక్షన్ ఏది చేశారో అది తెప్పించుకుని డిసిహెచ్ఎస్, నేను చూసాము. అది సరైనదే. డాక్టరు, నర్స్ తో కూడా మాట్లాడటం జరిగింది. ఘటనపై ఎంక్వయిరీ వేసాం. త్వరలోనే క్లారిటీ వస్తుంది. రిపోర్ట్ ఆధారంగానే చర్యలు ఉంటాయి. ప్రస్తుతానికి పిల్లలందరూ స్టెబుల్ గా ఉన్నారు. రెండు, మూడు రోజుల్లో అందరూ రికవరీ అవుతారు. శుక్రవారం రాత్రి ఏం జరిగిందో సిసిటివి ఫుటేజ్ ను పరిశీలిస్తున్నాం. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళతాం.

### మానవ తప్పిదమని తెలితే కఠిన చర్యలు...
### కుందూరు జయవిర్ రెడ్డి (ఎమ్మెల్యే )

విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించి చిన్నారులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 12 మంది పిల్లలు అనారోగ్య కారణంగా అడ్మిట్ అయ్యారు. స్థానికులు కావడంతోనే ఇంటికి తీసుకు వెళ్లినట్లు తెలిసింది. అందరూ క్షేమంగానే ఉన్నారు. విషయంపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరిగింది. పిల్లలకు ఇచ్చిన మందులను డ్రగ్ ఇన్స్పెక్టర్ కు పంపించాము. ఎంక్వయిరీ చేయమని డిసిహెచ్ఎస్ కు చెప్పడం జరిగింది. మానవ తప్పిదమని తేలితే కఠిన చర్యలే ఉంటాయి. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటాం.

## మానవత్వం చాటిన దేవాపూర్ పోలీసులు
### అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఎస్ఐ, సిబ్బంది

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15:**



జిల్లాలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగారాం, పోలీస్ సిబ్బంది శనివారం అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడి, మానవత్వం చాటారు. దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న కాల్వల తిరుపతి అనే వ్యక్తి శనివారం తన భార్యతో గొడవపడి, చనిపోతానంటూ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. చాలా సమయం వరకు తిరుపతి ఇంటికి రాకపోయేసరికి అతని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అతని పెద్ద కుమారుడు దేవాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుపై దేవాపూర్ ఎస్ఐ గంగారం తక్షణమే




స్పందించి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో గంట సమయంలోనే తిరుపతి దేవాపూర్ లోని సల్పల వాగు సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించి, వెంటనే తన సిబ్బందిని తీసుకుని అక్కడికి వెళ్లగా, తిరుపతి అటవీ ప్రాంతంలో ఒక చెట్టు కింద అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే స్పందించిన ఎస్ఐ, పోలీస్ సిబ్బంది తిరుపతిని చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి ఆచూకీని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టడంతో పాటు అతని ప్రాణాలు కాపాడిన ఎస్ఐ గంగారాం, పోలీస్ సిబ్బంది సేవలను పలువురు అభినందించారు.

## నేడు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో ఇండక్షన్ ప్రోగ్రాం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15:**

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో 2025-26 విద్యా సంవత్సరంలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలు చదువుతున్న విద్యార్థులకు, వారికి బోధించే కౌన్సిలర్లకు ఆదివారం ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ శనివారం ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా నేటి నుంచి స్టడీ సెంటర్ లో కాంటాక్ట్ కం కౌన్సెలింగ్ తరగతులు సైతం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, కౌన్సిలర్లు తప్పకుండా సకాలంలో హాజరై, ప్రస్తుత విద్యా సంవత్సరం సమాయత్తాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## చండ్ర పుల్లారెడ్డి వర్ధంతి, పుస్తక ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15:**

భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట రూపకర్త చండ్ర పుల్లారెడ్డి (సిపి రెడ్డి) 41 వర్ధంతిని, అదేవిధంగా ఆయన రచించిన రచనలతో ముద్రించిన పుస్తక ఆవిష్కరణ సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి శ్రీనివాస్ కోరారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మార్క్స్ భవనంలో నిర్వహించిన సమావేశంలో కార్యక్రమ పోస్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, సిపి రెడ్డి రాసిన కొన్ని ముఖ్యమైన రచనలను పుస్తక రూపకంగా ముద్రించి, నవంబర్ 19న సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో



హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపి రెడ్డి వర్ధంతి, పుస్తక సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చండ్ర పుల్లారెడ్డి భారత స్వాతంత్రోద్యమ కాలంలో వలస రాజ్యాపాలనకు వ్యతిరేకంగా విద్యార్థులను పోరాటల వైపు కదిలించాలని గుర్తు చేశారు. దేశం సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలంటే స్వాతంత్రోద్యమానికి కమ్యూనిస్టు పార్టీ నేతలు నేతృత్వం వహించాలని భావించి, ఉన్నత చదువులు వదులుకొని, ఉద్యమంలో ఆయన క్రియాశీలకంగా పాల్గొన్నారన్నారు. 1952 లో నందికొట్కూరు శాసనసభ్యులుగా ఎన్నికై, అనేక పోరాటాలు నిర్మించారని, పార్టీ పిలుపుమేరకు పదవికి రాజీనామా చేసి, భారత విప్లవోద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. సిపిఐ, సిపిఎం పార్టీలు అనుసరించిన మితివాద రివిజనిస్ట్ సిద్ధాంతాన్ని ఎండగట్టి, విప్లవకారులు భారత విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకున్నారన్నారు. నగ్జల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ ఉద్యమాలకు నాయకత్వం వహించి, ప్రతిఘటన పోరాటాలు నిర్మించారని వివరించారు. దేశంలో నూతన ప్రజాస్వామిక విజయవంతం చేయడానికి, పురోగమింప చేయడానికి తన జీవిత కాలమంతా కృషి చేశాడని కొనియాడారు. సిపి రెడ్డి విప్లవ సైద్ధాంతిక అవగాహనను, అయన సాహసోతమైన ఆచరణను మనం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సిపి రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన రచించిన ముఖ్యమైన రచనలను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ తెలుగు, ఇంగ్లీష్ అనువాదాలతో పుస్తకాలను తీసుకువస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బ్రహ్మానందం, అరుణోదయ రాష్ట్ర నాయకులు మల్లన్న, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దొండ ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ, ఐఎఫ్టియు జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, శంకర్, సత్యం, సురేందర్, చంద్రమౌళి, ఏఐకేఎంఎస్ నాయకులు లక్ష్మణ్, సారన్న, రాజన్న లు పాల్గొన్నారు.

## మార్గదర్శకాలకు కట్టుబడి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ
### ప్రతి దశలో ఖచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించాలి
### సీఈఓ సుదర్శన్ రెడ్డి

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు కట్టుబడి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని అమలు చేయాలని, ప్రతి దశలోను ఖచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించాల్సిందేననీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం తెలంగాణలోని అందరు ఇఆర్ఓలు, ఏఆర్ఓలతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతి, అలాగే పెండింగ్లో ఉన్న ఎన్నికల సంబంధిత



అంశాలను ఆయన సమీక్షించారు. ఓటరు జాబితా నవీకరణ, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం, ఫీల్డ్ ధృవీకరణ, డేటా ఎంట్రీ, ఖచ్చితత్వం వంటి ముఖ్య అంశాలపై సీఈఓ అధికారులకు సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి ఓటరు జాబితా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా, శ్రద్ధగా పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. ఖచ్చితమైన, లోపరహిత ఓటరు జాబితా ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దారులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు మానసిక వికాసం.. ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు మానసిక వికాసం కలుగుతుందని ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి అన్నారు. ఈనెల 14 నుండి 16 వరకు నిర్వహించనున్న 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లా ఫుట్ బాల్ క్రీడా పోటీలను శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం లోని డాన్ బాస్కొ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యంతో పాటు, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అనేక అవకాశాలు కల్పిస్తున్నదని వీటిని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబడచడమే కాకుండా క్రీడలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్




గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఇన్చార్జి విమల, డిస్ట్రిక్ట్ సెక్రటరీ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక



# కార్మికులకు ప్రథమ కర్తవ్యంగా వైద్య సేవలు అందించాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15:**




ప్రకృతి విరుద్ధంగా భూగర్భంలో విధులు నిర్వహించి, వైద్య సహాయం కొరకు సింగరేణి ఆసుపత్రికి వెళ్లే ఉద్యోగులకు ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు, సిబ్బంది నిబంధనల ప్రకారం కాకుండా వైద్యం అందించడం ప్రథమ కర్తవ్యం గా కార్మికులకు వైద్యం అందించాలని కార్మికులు కోరుతున్నారు. శనివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సింగరేణి ఉద్యోగి చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి వెళ్లగా అక్కడ అతనికి స్కిన్ డాక్టర్ ఓపి రాయడానికి ఆసుపత్రి సిబ్బంది నిరాకరించారు. ముందుగా సమీపంలోని డిస్పెన్సరీ నుండి ఓపి స్లిప్ రాయించుకొని రావాలని, నేరుగా రాకూడదని తెలుపుతూ ఉద్యోగికి వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యం నిరాకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగి మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం విధులు నిర్వహించడం అభినందనీయం, కానీ కార్మికుడి పరిస్థితి అర్థం చేసుకొని, కొన్ని కొన్ని సందర్భాలలో వైద్య సేవలు అందించాలని కోరారు. చిన్న చిన్న కారణాలతో వైద్య సేవలను నిరాకరించడం తగదన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి, ప్రకృతికి విరుద్ధంగా భూగర్భ నుండి బొగ్గును ఉత్పత్తి చేసి, సింగరేణిని లాభాల బాట పట్టిస్తున్నామని, నిత్యం ప్రాణాలతో చెలగాటమాడడంతోపాటు  అనేక వ్యాధులతో సతమతమవు తున్నామని, అటువంటి తమకు వైద్యం అందించడం ప్రథమ లక్ష్యంగా సింగరేణి వైద్యులు, సిబ్బంది పనిచేయాలని కోరారు. ముందుగా వైద్యం అందించి, అనంతరం నిబంధనలను తెలియజేస్తూ, మరల అలా రాకూడదని సూచిస్తే బాగుంటుంది కానీ మొత్తానికే వైద్యం నిరాకరి ంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇటువంటి వ్యవహారాలపై సింగరేణిలో గెలిచిన సంఘాలతో పాటు మిగిలిన సంఘాలు సింగరేణి యాజమాన్యం దృష్టి సారించాలని కోరారు.

# బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్'

## ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగింపు

## కాంగ్రెస్ సంచలన ఆరోపణలు

**పాట్నా,**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ ఘన విజయం సాధించిన వేళ కేరళ కాంగ్రెస్ సంచలన వ్యాఖ్యలు చేసింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 128 నియోజకవర్గాల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించింది. ఎన్?డీఏ గెలిచిన 202 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 128 స్థానాల్లో విజయం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేపట్టిన సమయంలో తొలగించిన ఓట్లు తర్వాత వచ్చిందని విమర్శించింది. ఓట్ల తొలగింపు డేటాను విశ్లేషించి, ప్రతి నియోజకవర్గంలోని గెలుపు మార్జిన్?తో పోల్చిన అనంతరం కాంగ్రెస్ ఈ ఆరోపణలు చేసింది.ఎస్ఐఆర్ నిర్వహించి కేంద్ర ఎన్నికల సంఘం నిజమైన ఓటర్లను ఏకపక్షంగా తొలగించిందని కాంగ్రెస్ ఆరోపించింది. "బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది. ఎన్ డీఏ గెలిచిన 202 స్థానాల్లో 128 సీట్లు ఎస్ఐఆర్–ఆధారిత ఓట్ల తొలగింపుల ద్వారా గెలిచింది. సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల తొలగింపు డేటాను మేము విశ్లేషించాం. ప్రతి నియోజకవర్గంలోని గెలుపు మార్జిన్ తో పోల్చాం. అప్పుడు తేడా స్పష్టంగా తెలిసింది. నిజమైన, జీవించి ఉన్న ఓటర్లను ఎస్ఐఆర్ కింద ఏకపక్షంగా తొలగించారు." అని కేరళ కాంగ్రెస్ ఎక్స్?లో పోస్ట్ చేసింది.ఈసీ విడుదల చేసిన డేటా సెట్?లో ఒక్క అక్రమ వలసదారుడు కూడా కనిపించలేదని హస్తం పార్టీ తెలిపింది. ఎస్ఐఆర్ పేరుతో ఎన్?డీఏ పేద, బడుగు, బలహీన వర్గాల ఓటర్లను తొలగించిందని ఆరోపించింది. ఎస్ఐఆర్ చేపట్టి బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులను గుర్తించి ఓటర్ జాబితా నుంచి తొలగించాల్సి ఉందని పేర్కొంది. కానీ ఎన్నికల సంఘం విడుదల చేసిన మొత్తం డేటా సెట్ లో ఒక్క అక్రమ వలసదారుడు కూడా లేరని స్పష్టం చేసింది. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి అని ప్రధాని మోదీ గతంలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఉదహరించింది. బీజేపీ గేమ్ ప్లాన్?ను ప్రజలు గ్రహించాల్సిన అవసరం ఉందని, లేదంటే భారతీయ జనతా పార్టీ ప్రతి పౌరుడిని ఓటరు జాబితా నుంచి తొలగిస్తుందని ఎద్దేవా చేసింది."నిజానికి జరిగింది ఎస్ఐఆర్ పేరుతో ఎన్?డీఏ పాలనలో బాధపడుతున్న పేద, దుర్బల ఓటర్లను తొలగించడానికి జరిగిన ఒక పెద్ద ప్రక్షాళన. పేదలను



ఓటర్ జాబితా నుంచి తొలగించి, ఓట్లు వేయకుండా అడ్డుకున్నారు. ఆ తర్వాత దశలవారీగా ఎన్నికలు నిర్వహించారు. అసలైన ఓటర్ల స్థానంలో డమ్మీ బ్రెజిలియన్లను ఓటర్ జాబితాలో చేర్చుతారు. వారి తరపున ఓటు వేస్తారు. అలాగే ఎప్పటికీ ఎన్నికలలో బీజేపీ గెలుస్తూనే ఉంటుంది" అని కేరళ కాంగ్రెస్ విమర్శించింది.మరోవైపు ఈవీఎంలు, ఈసీపై మహాగఠ్ బంధన్ ఆరోపణలు గుప్పించడంపై ఎల్జేపీ(రామ్ విలాస్) పార్టీ అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ మండిపడ్డారు. వారు తమ తప్పులను సమీక్షించుకోవడానికి సమయం కేటాయిస్తే మంచిదని ఎద్దేవా చేశారు. "మహాగఠ్ బంధన్ నాయకులు ప్రతి విషయంలోనూ తప్పులు వెతుకున్నారు. ఈవీఎం, ఈసీ అధికారులను నిందిస్తున్నారు. తప్పులు వెతకడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ తమ తప్పులను ఆత్మపరిశీలన చేసుకోవడం కోసం ఎక్కువ సమయం కేటాయిస్తే ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉంది. పరిమితికి మించి వ్యక్తిగత వ్యాఖ్యలను ఏ బీహారీ కూడా సహించరు. దీని వల్ల మహాగఠ్ బంధన్ పదే పదే ఓటములను చవిచూస్తోంది" అని చిరాగ్ వ్యాఖ్యానించారు. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ విజయకేతనం ఎగురవేసింది. 202 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ 89, జేడీయూ 85, చిరాగ్ పాసవాన్ పార్టీ 19, ఆర్ఎల్ఎం 4, హెచ్ఏఎం 5 సీట్లు గెలిచాయి. విపక్ష కూటమి 34 స్థానాలకే పరిమితమైంది. జంగిల్ రాజ్ నాటి చీకటి రోజులను గుర్తుచేసుకున్న ప్రజలు ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్ బంధన్ ను తిరస్కరించారు. ఆర్జేడీ 25 , కాంగ్రెస్ 6, లెఫ్ట్ పార్టీలు 3 స్థానాల్లో గెలిచాయి. ఎంఐఎం ఐదింట్లో పాగా వేసింది.

# మహేశ్ బాబు నవ్వుకు ఫిదా అవ్వాల్సిందే..

## టాక్ ఆఫ్ ది టౌన్‌గా వారణాసి ఈవెంట్

టాలీవుడ్ ప్రేక్షకులతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29. రామోజీఫిలిం సిటీలో ఏర్పాటు చేసిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ ఈ చిత్రానికి వారణాసి టైటిల్‌ను ఫైనల్ చేశారని తెలిసిందే. ఇప్పటికే వారణాసి టైటిల్ గ్లింప్స్ నెట్టింటిని షేక్ చేస్తోంది.మహేశ్ బాబు త్రిశూలాన్ని చేతపట్టుకుని ఎద్దు (నంది)పై స్వారీ చేస్తున్న విజువల్స్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. కాగా ఈవెంట్‌లో గ్రే కలర్ సూట్‌లో స్టైలిష్ హెయిర్, గడ్డంతో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నాడు మహేశ్ బాబు. ఎప్పటిలా కాకుండా ఈ సారి నయా స్టైలిష్ లుక్‌లో చిరునవ్వులు చిందిస్తూ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు మహేశ్ బాబు. ఇక ప్రియాంకా చోప్రా సంప్రదాయం ఉట్టిపడేలా లంగావోణిలో కనిపించింది.సూపర్ కూల్ అండ్ స్టైలిష్‌గా కనిపిస్తున్న తమ అభిమాన హీరోను, చిరునవ్వులు చూసి ఎగిరిగంతేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. దీనికి సంబంధించిన విజువల్స్ కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈవెంట్‌లో శృతిహాసన్ డ్యాన్స్‌తో స్టేజ్‌ను షేక్ చేసింది. ఈవెంట్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్‌తోపాటు పలువురు సెలబ్రిటీలు సందడి చేశారు.







# ఇంతకు మించిన వార్త లేదా?

అగ్ర కథానాయిక తాప్సీ తన వైవాహిక జీవితం గురించి ఇప్పటివరకు ఎక్కడా మాట్లాడలేదు. గతకొంతకాలంగా మీడియాకు కాస్త దూరంగా ఉంటూ సినిమాల మీదనే దృష్టి పెడుతున్నదీ భామ. 2023లో డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో తాప్సీ వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. విరామ సమయాల్లో తన అత్తామామలను కలిసేందుకు డెన్మార్క్ వెళ్లివస్తుంటుంది తాప్సీ. ఈ నేపథ్యంలో ఆమె డెన్మార్క్‌కు మకాం మార్చిందని, కేవలం షూటింగ్ సమయాల్లోనే ముంబయికి వస్తున్నదని కొన్ని ఆంగ్ల పత్రికల్లో కథనాలొచ్చాయి. వీటిపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది తాప్సీ. తాను డెన్మార్క్‌కు షిఫ్ట్ అయినట్లు ఓ ఆంగ్లపత్రిక రాసిన వార్తను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ సెటైరికల్‌గా రియాక్ట్ అయింది. 'ఈ పత్రిక వారికి ఇంతకు మించిన సెన్సేషనల్ వార్త దొరకలేదు కావొచ్చు. ఏదైనా వార్త రాసేముందు కొంచెం పరిశోధన చేయండి. మీకో విషయం చెప్పాలి%ా% ముంబయిలోని ఈ చల్లటి వాతావరణంలో దోశ తింటూ నేను ఈ వార్తను చదువుతున్నా' అంటూ వ్యంగ్యంగా కామెంట్ చేసింది. ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. ప్రస్తుతం తాప్సీ హిందీలో గాంధారి, ఓ లడ్‌కీ హై

# రైతులు లబ్ధి పొందే విధంగా పంట సాగు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15:**

జిల్లాలోని రైతులు లబ్ధి పొందే విధంగా పంట సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశం మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో యాసంగి 2025 - 26 సీజన్ సిద్దత, వ్యవసాయ కార్యకలాపాలు, పంట సాగు, కొనుగోలు వ్యవస్థలపై ప్రాథమిక చర్యలు, మార్గదర్శకాలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్





మాట్లాడుతూ, రాబోయే యాసంగి కాలంలో లబ్ధి పొందే విధంగా రైతులు పంట సాగు చేయాలని, ఆ దిశగా అధికారులు రైతులకు అవసరమైన మెలకువలు, సలహాలు అందించాలని తెలిపారు. జిల్లాలో వచ్చే యాసంగి సీజన్‌లో సుమారు 1 లక్ష 43 వేల ఎకరాలలో పంటలు సాగు జరిగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అధికారులు తమ పరిధిలో అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. మండలాల వారీగా ఎరువులు, యూరియా నిల్వలను సమీక్షించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరఫరా వుండేలా చర్యలు తీసుకోవాలని, పంట ఉత్పత్తి విధానాలు, ఆధునిక సాంకేతిక పద్ధతులు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, రాయితీలు, సేవల గురించి గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 2%-%5 ఎకరాల పంట సాగు చేసే రైతులకు టిఆర్ లను మండల వ్యవసాయ అధికారులు సకాలంలో జారీ చేయాలని, 5 ఎకరాలకు పైబడిన రైతుల



విషయమై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, ధృవీకరించిన నివేదికలను జిల్లా వ్యవసాయ కార్యాలయానికి అందించాలని తెలిపారు ఇటీవల జిల్లాలో చోటు చేసుకున్న సహజ కారణాల వల్ల నష్టపోయిన పంటలపై వ్యవసాయ విస్తరణ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పంట నష్టం నివేదికలను స్పష్టంగా రూపొందించి సమర్పించాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, వరి ధాన్యం ధ్రువీకరణ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే జరిగేలా చూడాలని తెలిపారు. పత్తి సగటు కొనుగోలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేసి రోజువారీగా సమర్పించాలని తెలిపారు. యాసంగి 2025-26 సీజన్‌లో పంట సాగు నుండి కొనుగోలు వరకు ప్రతి దశలో రైతులకు సకాలంలో సేవలు అందించాలని, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పంట సాగులో డ్రోన్స్ వినియోగంపై క్రాప్ క్రాఫ్ట్స్ ఇన్నోవేషన్స్ కంపెనీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వ్యవసాయ సాగులో నూతన సాంకేతికత డ్రోన్స్ వినియోగం ద్వారా విప్లవాత్మక మార్పులతో అధిక పంట దిగుబడి పొందవచ్చుని, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ కీలక నేత ఆజాద్ అలియాస్ గోపన్న లొంగుబాటు?

**అక్షర కలం/ హైదరాబాద్**



మావోయిస్టు పార్టీకి సంబంధించి మరో భారీ లొంగుబాటు చోటు చేసుకుంది, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్, అలియాస్ గోపన్న, నేతృత్వంలో భారీగా క్యాడర్ లొంగిపోయే అవకాశం కనిపిస్తుంది మావోయిస్టు పార్టీకి చెందిన మరో ఇద్దరు కీలక నేతలు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోనున్నట్టు తెలుస్తున్నది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు జిల్లా మోద్దుల గూడెం గ్రామానికి చెందిన డివిజన్ కమిటీ కార్యదర్శి కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్,అలియాస్ గోపన్న,తోపాటు డివిజన్ కమిటీ సభ్యుడు అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్ లొంగి పోనున్నట్టు సమాచారం. వీరితో దాదా పు 90% అగ్రనాయకత్వం జనజీవన స్రవంతిలోకి వచ్చినట్టేనని భావిస్తున్నారు.

# మిక్కిలినేని నరేందర్ కుటుంబానికి ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాతృమూర్తి ప్రమీలారాణి శుక్రవారం మృతి చెందగా.. విషయం తెలుసుకొని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల - నరేంద్ర దంపతులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం .....

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

## ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి తుమ్మల

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ఖమ్మం: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్ బండ్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి చేప పిల్లలను విడుదల చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అంతర్గతంగా పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందని, పారిశుద్ధ్య నిర్వహణలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. గోల్లపాడు ఛానల్, లకారం చెరువు, డంపు యార్డ్, కలెక్టరేట్, బస్టాండ్ పరిస్థితులను అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేసుకుని బాగు చేయడం జరిగిందని అన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలని, రోడ్ల విస్తరణతో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, వ్యాపారాలు బాగుపడతాయని అన్నారు.లకారం చెరువు బాగు చేస్తే ఖమ్మం నగర ప్రజలకు సాయంత్రం సమయంలో ఆహ్లాదంగా గడిపేందుకు ఒక వేదిక దొరికిందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సైతం అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్లాస్టిక్, చెత్త మురికి కాలువలో వేయడం ద్వారా దోమలు వ్యాప్తి చెంది, మన పిల్లలకే డెంగ్యూ వంటి రోగాలు వస్తున్నాయని, మన సంపాదన మొత్తం ఆస్పత్రుల పాలు అవుతున్నదని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. మన పిల్లలను బాగా చదివించుకోవాలని, ఇక్కడ మంచి రెసిడెన్షియల్ పాఠశాలలు, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ధంసలాపురంకు మురుగునీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లకారం ట్యాంక్ బండ్ లో మంత్రి చేతుల మీదుగా చేప పిల్లలు విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మత్సకారులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలు విడుదల చేస్తుందని అన్నారు. లకారం లో 82500 చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 3.5 కోట్ల చేప పిల్లలను నీటి వనరుల్లో 224 మత్స్యకార సహకార సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేస్తున్నామని తెలిపారు. చెరువులో విడుదల చేసే చేప పిల్లలకు సరైన సమయంలో ఫీడ్ అందే విధంగా చూడాలని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఖమ్మం నియోజక వర్గం పరిధిలో 17 లక్షల చేప పిల్లలను ఉచితంగా విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల విడుదల కార్యక్రమం ద్వారా మార్కెట్లో చేపల లభ్యత పెరుగుతుందని, ప్రజలకు మంచి ప్రోటీన్ ఫుడ్ అందుతుందని, దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ మత్స్యకార సహకార సంఘాలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డా. పి. శ్రీజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, స్థానిక కార్పొరేటర్ కృష్ణ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రామ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హెూమ్ గార్డుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం..

## - అదనపు ఎస్పీ మహేందర్ సమీక్ష...



**మెదక్, నవంబర్ 15 (అక్షర కలం):-**

శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు హెూం గార్డ్స్ కు ప్రమాద భీమా, ఆరోగ్య భీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ, అకౌంట్ హెూల్డర్ ప్రమాదంలో మరణిస్తే వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు రూ.40 లక్షలు పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ హెూమ్ గార్డులు జిల్లా పోలీస్ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తూ ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఈ సిబ్బందికి అవసరమైన సహాయం, మార్గదర్శకత మరియు సంక్షేమ కార్యక్రమాలను అందించడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఆర్థిక నిర్వహణ, పొదుపు అలవాట్లు, భవిష్యత్ ప్రణాళికపై సరైన అవగాహన పెంపొందితే కుటుంబాలు మరింత స్థిరతను, భద్రతను పొందగలవని వివరించారు. అకస్మాత్తుగా మరణం సంభవించిన సందర్భంలో కుటుంబాలకు కనీస ఆర్థిక భరోసా అందించడానికి టర్మ్ ఇన్సూరెన్స్ లేదా లైఫ్ కవర్ తప్పనిసరి అని ఆయన సూచించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలే భవిష్యత్తులో పెద్ద ఆర్థిక భారం కావచ్చని, అందువల్ల సరైన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కుటుంబాన్ని ఆర్థిక నష్టాల నుండి రక్షిస్తుందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని సేవింగ్స్ ప్లాన్‌లు, విద్యా పాలసీలు వంటి పథకాలలో పెట్టుబడి పెట్టడం ఎంతో మంచిదన్నారు. యాక్సిస్ బ్యాంక్ అందిస్తున్న తక్కువ ప్రీమియంతో కూడిన ప్రత్యేక ఇన్సూరెన్స్ ప్యాకేజీలు, కుటుంబ కవర్, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాలను ప్రతి హెూమ్ గార్డ్ సిబ్బంది తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.




ప్రభుత్వం మరియు ప్రైవేట్ బ్యాంకులు అందిస్తున్న రుణ పథకాలు, పొదుపు పథకాలు, బీమా సేవలు, పెన్షన్ ప్రయోజనాలు వంటి సౌకర్యాలు కూడా సిబ్బంది కుటుంబ భద్రతకు చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు. హెూమ్ గార్డుల సంక్షేమాన్ని మెరుగుపర్చేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, ఆర్థిక సలహా శిబిరాలను నిర్వహించే దిశగా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలంటే సిబ్బంది సంక్షేమం కూడా సమాన ప్రాధాన్యత కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్ , ఆర్ఐ శ్రీ శైలేందర్ , ఆర్ఎస్ఐ నరేష్ , యాక్సిస్ బ్యాంక్ అధికారులు, హెూమ్ గార్డ్ రైటర్ శ్రీ శ్రావణ్ జిల్లా హెూమ్ గార్డులు పాల్గొన్నారు.

# అన్నా ప్రజల్లోకి రా.. అన్నకు చెల్లెలు సలహా....

**మెదక్, నవంబర్ 15 (అక్షర కలం):-**

కేటీఆర్ సోషల్ మీడియాలోనే పోరాటం చేస్తున్నారని.. సమస్యల పై పోరాటం చేసేందుకు ప్రజలోకి రావాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత సలహా ఇచ్చారు. మెదక్ జిల్లాలో కవిత పర్యటన రెండవ రోజు శనివారం కూడా సాగింది. మెదక్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ కు కళ్లకు గంతలు కట్టి బీఆర్ఎస్ ను అధోగతి పాలు చేశారన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికలు రాష్ట్రంలో ప్రతి పక్షం బలంగా లేదన్న విషయాన్ని గుర్తు చేసిందన్నారు. అన్నా కేటీఆర్ సోషల్ మీడియాలోనే ప్రజల సమస్యలు తీసుకు వస్తున్నాడని, సోషల్ మీడియాను వీడి ప్రజల్లోకి వచ్చి సమస్యల పై పోరాటం చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంగా సరైన పాత్ర పోషించడం లేదన్నారు. గ్రామాల్లో అధికార పార్టీపైవ్యతిరేకత ఉన్న జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఓటమికి ప్రతిపక్షం బలంగా లేకపోవడమే ఓటమి పాలైందన్నారు.హరీష్ రావుకు 400 ఎకరాల భూమి హరీష్ రావు పార్టీని మోసం చేయడం మానుకోవాలన్నారు. . ఒక సభ సక్సెస్ అయితే కేసీఆర్ ని మోసినట్లు ఫీల్ అవుతున్నారని, ఆయన ముందు వీరంతాబచ్చులు అని పేర్కొన్నారు. హరీష్ రావుఅవినీతిని బయటపెట్టిన సీఎం ఎందుకుచర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రెడ్డిపల్లి, చిప్పలదుర్తి, తునికి గ్రామాల మధ్య హరీష్ రావు కు 400 ఎకరాల భూమి ఉందన్నారు. ఆయన భూమి కోసమే ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చారని విమర్శించారు.ఆ ప్రాంతంలో రిసార్ట్ నిర్మాణం చేసి ప్రజలను రానివ్వడం లేదన్నారు.గంగుల కమలాకర్ కోసమే ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్పు చిన్న చింతకుంటలో గంగుల కమలాకర్ కు15 ఎకరాలు, నవీన్ రావు కు 18 ఎకరాలుభూమి ఉండడం అలైన్ మెంట్ మార్చారనిరైతులు చెబుతున్నారని, నిజామా కదా





నేతలేచెప్పాలన్నారు. నేతల కోసమే ట్రిపుల్ ఆర్ ను నీటిలో వాన పాముగా రింగులు మార్చారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యేమదన్ రెడ్డికి హాస్టల్ అద్దె రూ.లక్షా 6 వేలుతీసుకుంటున్నాడని, విద్యార్థులకు కనీససౌకర్యాలు లేవన్నారు. ఐదేళ్లుగా విద్యార్థులు అవస్థలు పడుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఎలాంటివి కెసిఆర్ కు తెలిసి ఉండవని, తెలిస్తే ఆయన ఒప్పుకునే వారు కాదన్నారు.

# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





(అక్షర కలం నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్15)

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.శనివారం కలెక్టర్ చాంబర్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. ఎస్సీ 12, ఎస్ టి 4, పీహెచ్సీ 1 లకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం లింగేశ్వర్ గౌడ్, ఐ.పి.ఓ.నర్సింగ్ రావు, ఎల్ .డి ఎం విజయ్ కుమార్ సీటిఓ ప్రవీణ్ కుమార్ , యం . నరేశ్ అసిస్టెంట్ హైడ్రాలాజిస్ట్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ విద్యుత్ ఎస్సీ వెంకటరమణ ఎస్ఆర్ఓ కృష్ణ గౌడ్ సాయి తేజ రెడ్డి ఇరిగేషన్ ఈ ఈ బ్రహ్మానంద , కృష్ణ గౌడ్,డిపిఓ సుధాకర్ రెడ్డి లేబర్ శాఖ తిలక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు........ జిల్లా పౌర సంబంధాల అధికారి నారాయణపేట చేజారి చేయబడింది.

## ప్రజలతో మమేకమవుతు దామరగిద్ద పోలీసులు, గ్రామాల్లో బీట్ డ్యూటీ నిర్వహించి అవగాహన: దామరగిద్ద ఎస్సై రాజు



(అక్షర కలం నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్,15.)

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు దామరగిద్ద మండలంలోని లింగరెడ్డిపల్లి, లోకుర్తి, అన్న సాగర్ గ్రామాలలో దామరగిద్ద బీట్ డ్యూటీ పోలీసులు రాజశేఖర్, గోవర్ధన్ లు బీట్ డ్యూటీ నిర్వహించడం జరిగిందని దామరగిద్ద ఎస్సై రాజు తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారి స్థితిగతులు, సమస్యలు, భద్రతా అంశాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు



పోలీసులు ముఖ్యంగా క్రిందివిషయాలపై అవగాహన కల్పించారు: ప్రస్తుతం టెక్నాలజీతో పాటు పెరుగుతున్న సైబర్ నేరాల గురించి, తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, %ూూ% / బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని సూచనలుయువతలో వ్యాప్తి చెందుతున్న మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, వాటి చట్టపరమైన పరిణామాలు వివరించడం జరిగింది అనిగ్రామాల్లోకి వచ్చే అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది అని, గ్రామాలలో ముందస్త దొంగతనాలు జరుగకుండా ముందస్తు భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజలతో ఈ బీట్ డ్యూటీ ద్వారా పోలీసులకు గ్రామ పరిస్థితులపై అవగాహన ఏర్పడడమే కాక, గ్రామస్థుల్లో భద్రతపై నమ్మకం, అవగాహన పెరిగినట్లు తెలిపారు

## బాజ్జి మార్గం ద్వారానే కేసుల పరిష్కారం.

(అక్షర కలం నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 15)

రాజీమార్గం ద్వారా 2030 కేసుల పరిష్కరణ ప్రధాన న్యాయమూర్తి శ్శోయ శ్రీనివాసులు. గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్నూ శనివారం రోజున నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లాలోని ఉన్న నారాయణపేట మరియు కోస్గి న్యాయస్థానాల్లో రాజీమార్గం ద్వారా 2030 కేసులు పరిష్కరించడం జరిగింది ఇందులో భాగంగా ప్రభుత్వానికి 5,80,000/- వేల ఆదాయాన్ని సమకూర్చింది అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ. బోయ శ్రీనివాసులు గారు తెలిపారు .. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని వారు మళ్లీ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం తమ కేసులకు ఇరు వర్గాల వాళ్ళు రాజీ పడటానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. డిసెంబర్13న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని న్యాయమూర్తులకు మరియు పోలీస్ అధికారులకు ఆదేశించారు. జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు శ్రీ బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ %ఋూూ% వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ బి మనోజ్, మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య మనవరాలు రిశ్విత అన్నప్రాశన వేడుక నగరం లోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం జరగగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి హాజరై దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు

వలిగొండ నవంబర్ 15 అక్షరకలం:నేటి నుండి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు,ఎంపీడీవో జలంధర్ రెడ్డి తెలిపారు. 2014 నుండి మార్చి 31 2025,వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై 15వ విడత సామాజిక తనిఖీ నిర్వహించుటకు,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి,ఏపీవో పరశురాములు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందానికి,సమావేశం నిర్వహించి రికార్డులను అందజేసినట్లు తెలిపారు.మొదటి విడతలో సామాజిక తనిఖీల్లో భాగంగా ఆరూరు,దుప్పల్లి,గోపరాజుప ల్లి,నాగారం,సుంకిశాల ,లింగరాజు పల్లి,నర్సాయిగూడెం,పహిల్వాన్ పురం,రెడ్లరేపాక,నర్సపురం,లోతుకుంట గ్రామాలలో తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు.

## శ్రీ వీర కాశీ పట్టణంలో కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణోత్సవం

### భక్తులకు మహా అన్నదానం



అక్షర కలం/పాలేరు:

పవిత్ర కార్తిక మాసం సందర్భంగా మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు శ్రీ వీర కాశీ పట్టణంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవాన్ని ఆలయ పూజారి మడి కంటి వీరభద్ర స్వామి వేద పండితులు పూజారి లక్ష్మణ్ శర్మ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తల చైర్మన్ మడికంటి వీరభద్ర స్వామి... సుగుణమ్మ (గురుమాత ) మడి కంటి శంకర్ (గురుస్వామి ) మడి కంటి నాగమణి ధర్మపత్నిలు మాట్లాడుతూ వీర కాశీపట్నం 13వ వార్షికోత్సవాలు స్వస్తిశ్రీ వ్యవహారిక చంద్రమనేనా విశ్వాసు నామ పవిత్ర కార్తీక మాస బహుళ ఏకాదశి సందర్భంగా వీర కాశీ పట్టణం శివాలయం లో అభిషేకాలు ఆకాశదీపం దీపోత్సవం శివపార్వతుల కళ్యాణం సందర్భంగా రేసు సత్తిరెడ్డి ... సునీత దంపతులు బర్మావత్ నాగేంద్రబాబు.... రేణుక దంపతులు బాడిస వీరన్న....సరస్వతి దంపతులు వర్మావత్ రంగా.... బుజ్జి దంపతులు పీటల మీద కూర్చోవడంతో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించామని ఆలయానికి వచ్చిన భక్త జనానికి మహా అన్నదానం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్త అశేష జనం పిండిప్రోలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15:

వృద్ధులు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి యాదయ్య, మంచిర్యాల ఎసిపి ప్రకాష్, అధికారులు, వృద్ధులతో కలిసి వాకథాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వృద్ధులు తమ జీవితంలో ఎదురైన సవాళ్లను అధిగమించి ఎంతో అనుభవంతో తమ పిల్లలకు భవిష్యత్తు మార్గదర్శకాలను సూచిస్తారని తెలిపారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, వయో వృద్ధులు హక్కులు, చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వృద్ధులు తమ యవ్వనంలో చేసిన అభివృద్ధి ఫలాలను మనం అనుభవిస్తున్నామని తెలిపారు. నవంబర్ 21వ తేదీన పోలీస్, సంక్షేమ శాఖల సమన్వయంతో



వయోవృద్ధులకు వారి హక్కులు, చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వయోవృద్ధులకు పోలీస్ శాఖ నుండి చట్టం ప్రకారం సంక్షేమ శాఖ పరిధిలో సహాయం చేసేందుకు ముందుంటామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు, ఉద్యోగాలు ఇప్పించి తర్వాత వారి నిరాదరణతో పోషణ కష్టంగా మారే పరిస్థితులు వస్తున్నాయని, వయోవృద్ధుల చట్టం ప్రకారం పోషణ తమ హక్కు అని తెలుసుకునే విధంగా వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో నిమోనియా నివారణకు ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15:

జిల్లాలో నిమోనియా వ్యాధి నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత, ఉప వైద్యాధికారి సుధాకర్ నాయక్, ఆర్ఎస్ పద్మ, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు లతో కలిసి నిమోనియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్, ఉప కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది ద్వారా నిమోనియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, 5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యులకు వివరించాలని తెలిపారు. నిమోనియా వ్యాధి బ్యాక్టీరియా, వైరస్ ల కారణంగా ఊపిరితిత్తులకు వచ్చే ఇన్ఫెక్షన్ అని, చలికాలంలో పిల్లలు జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతుంటే వెంటనే సమీప వైద్యులను సంప్రదించి, టీకాలు ఇప్పించి, తగు చికిత్స పొందాలని తెలిపారు. నిమోనియా నివారణపై అవగాహన కార్యక్రమాలను 3 నెలల పాటు జిల్లాలో కొనసాగించాలని, స్వచ్ఛంద సంస్థలు, అంగన్వాడీ కార్యకర్తలు తమ పరిధిలో ప్రతి ఇంటి పెద్దలకు అవగాహన కల్పించాలని, వ్యాధి నివారణ పై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి / మోటకొండూర్ నవంబర్ 15 అక్షరకలం:

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థిని,విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కింద విద్యార్థులకు ప్రతి రోజు ఇచ్చే భోజనం, మెనూను పరిశీలించారు.విద్యార్థులకి ఇచ్చే ఆహారంలో సరిపడా పప్పు,కూరగాయలు ఎక్కువగా లేవని.మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాల్సిన ఆహారాన్ని ఇవ్వాలని,ఆదేశించారు.పాఠశాలలో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి,జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో బాలుర,బాలికల టీమ్ లు 1,2 పతకాలు సాధించినందుకు, విద్యార్థులను అభినందిం చారు.క్రీడల్లో లాగా చదువులో కూడా సత్తా చాటాలని సూచించారు.విద్యార్థుల క్లాస్ రూమ్ ను పరిశీలించి,ముగ్గురు లేదా ఐదుగురు విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని,విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక



తరగతులు నిర్వహించాలన్నారు.పదవ తరగతికి పాఠాలు బోధించే ఉపాధ్యాయులకు,అవసర మైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లో సెలవులు ఇవ్వొద్దని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.పాఠశాలలో కీర్తి కుమార్ అనే విద్యార్థి,సార్ మాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని,కలెక్టర్ ని ధైర్యంగా అడగగా వెంటనే సంబంధిత ఎంపీడీఓతో మాట్లాడి విచారించగా వాళ్లకు స్థలం లేదు %ూ%2 లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని,కలెక్టర్ కి,విద్యార్థికి, వివరించారు.విద్యార్థి ధైర్యాన్ని మెచ్చుకొని విద్యార్థి కీర్తి కుమార్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు.

# ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది

## ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్

**అక్షర కలం/భద్రాచలం**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బక్కచింతలపాడు,కిష్టారంపాడు,వీరాపురం,రాళ్ళపురం,తిమ్మిరిగూడెం,కమలాపురం గ్రామాల ప్రజలకు





తిమ్మిరిగూడెంలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి నరేందర్,భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ సందర్శించారు.సి ఆర్ పి ఎఫ్ బినూట నలభై ఒక్కటి. బి యన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్,చర్ల సీఐ రాజు వర్మ,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ ఇతర పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి ఈ ఆరు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని రెండు వందల యాభై కుటుంబాలతో సమావేశమయ్యారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ ఆరు గ్రామాల ప్రజలకు నెస్టలే కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అదివాసీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.దోమల వలన డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్ట్ లే కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## రాజకీయ కుట్ర

**అక్షర కలం/ భద్రాచలం**

మోడీ, బీజేపీ, ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్త కుట్ర ఇది చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర మిత్రులారా అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్, దేశంలో అందరికన్నా ముందుగా ఎస్సీ




వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం చేయడం, దాన్ని కర్ణాటక కాంగ్రెస్ సర్కార్ ఫాలో అవ్వడం, దేనికి నిదర్శనం రాహుల్ గాంధీకి ఇదంతా తెలిసే జరుగుతా ఉందా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని డప్పు కొట్టుకునే రేవంత్ రెడ్డి, ఈ యొక్క సామాజిక న్యాయం ఎస్సీలకు రిజర్వేషన్ పేరుతో పడేసే కేవలం ఎంగిలి మెతుకుల్లోనేనా ఈ దేశ సంపద, ముఖ్యమంత్రి పదవి,,మంత్రి పదవులు ఈ దేశ పరిశ్రమలు జడ్జెస్ నియామకాలు, పరిశ్రమల్లో అక్కర్లేదా రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.. నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న పదకొండు వందల ఎనిమిది ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో యాభై తొమ్మిది ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, చంద్రబాబు మాల సామాజిక వర్గం పై ప్రగతించుకుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై తనకు ఏ విధమైన ఈర్ష ద్వేషాలు ఉన్నాయో చేసి చూపించాడు, మాలల హెూల్సేల్ మేనమామ మాలలకు అన్యాయం జరుగుతున్న ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయాం , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారా ఈ కార్యక్రమంలో, పల్లంటి రమేష్, అల్లాడి పౌల్ రాజు, బొజ్జ వెంకటేశ్వర్లు, చిట్టి రాజారత్నం, బాబు, బండి కళ్ళ రవిబాబు, బత్తుల రమేష్ , బిత్ర సాయి బాబు బల్లెం లక్ష్మణ్, కననపర్తి రాజారావు, నెల్లి సూరిబాబు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

### టీజీఈ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం : గ్రంథాలయాల ఆధునిక దేవాలయాలని పుస్తక పఠనంతో జ్ఞానభివృద్ధి సాధ్యమని తెలంగాణ ఉద్యోగుల సంఘం జేఏసీ ఏలూరు శ్రీనివాసరావు అన్నారు . జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన బాండగారాలని నిరుద్యోగులు ఎంతోమంది గ్రంథాలయంలో చదువుకొని ఉద్యోగాలు సాధించారని అన్నారు . గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా రెండోవ రోజు పుస్తక ప్రదర్శన పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు , రాష్ట్ర కమిటీ కార్యదర్శి జైపాల్ జిల్లా , గ్రంథాలయ సంస్థ జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవిఎస్ఎల్ ఎన్ రాజు , సెక్రటరీ ఇమామ్ , గ్రంథాలయ ఉద్యోగులు జె భాస్కరరావు , లలిత కుమారి , సిహెచ్ శ్రీనివాస్ , భూక్యా బాబు , కే రవిబాబు తదితరులు పాల్గొన్నారు .

## డయల్ యువర్ ఎస్పీ ఫిర్యాదుకు స్పందన, తీలేరు మరికల్ ప్రధాన రోడ్డుపై ఉన్న బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు: ఎస్పీ డాక్టర్ వినీత్.

**(అక్షర కలం నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 15.)**

డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో మరికల్ మండలం తీలేరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి జిల్లా ఎస్పీ గారికి ఫోన్ ద్వారా తీలేరు నుంచి మరికల్ ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు, లేకపోవడంతో, ముఖ్యంగా రాత్రివేళల్లో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాబట్టి బారికేడ్లపై రేడియం స్టిక్కర్లు వేయించాలని ఎస్పీ గారికి వినతి చేశారు. ఈ ఫిర్యాదును అత్యంత ప్రాముఖ్యంగా తీసుకున్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు సిబ్బందికి వెంటనే ఆదేశాలు జారీ చేసి, రోడ్డుపై ఉన్న బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు తక్షణమే అమర్చేలా చర్యలు తీసుకున్నారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి సూచనలు ఎంతో ఉపయోగకరమని, డయల్ యువర్ ఎస్పీ ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును గౌరవించి తక్షణమే స్పందిస్తామని ఎస్పీ తెలిపారు.




## చిన్నారిని ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య మనవరాలు రిశ్విత అన్నప్రాశన వేడుక నగరం లోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం జరగగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి హాజరై దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 93 కేసులు పరిష్కారం

### – లోక్ అధాలత్ ను వినియోగించుకున్న కక్షిదారులు



**నకిరేకల్ నియోజకవర్గం : (నవంబర్ 15) అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 93 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు ఇంఛార్జి ఎస్.శిరీష కోర్టు హల్ లో ప్రత్యేక లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు, ప్రీ లిటికేషన్, భూ వివాద కేసులు 77, ఇతర పిట్టి కేసులు 16 పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. కోర్టు ప్రాంగణంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి పోలీస్ సిబ్బంది సమక్షంలో వివిధ రకాల కేసులు నిమిత్తం కోర్టు కి వచ్చిన వారికి లీగల్ సర్వీసెస్ ద్వారా కేసులు పరిష్కరించుకునే మార్గాలు, సూచనలు అందజేశారు. అనంతం వారికి లోక్ అదాలత్, లీగల్ సర్వీసెస్ కి సంబందించిన బ్రోచర్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఆనందోత్సవాలు

**చిట్యాల : (నవంబర్ 15) అక్షర కలం**

బీహార్ లో నేషనల్ డెమొక్రటికల్ అలయన్స్ ప్రభుత్వం గెలుపొందడం తో చిట్యాల భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్వీట్లు తినిపించుకుంటూ ఆనంద ఉత్సవాలు నిర్వహించారు. 243 సీట్లకు గాను 202 సీట్లు గెలుచుకొని అఖండ విజయం సాధించడం తోపాటు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి మరోసారి గట్టి గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, బిజెపి అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహలింగం, బొడిగ అశోక్, పల్లె వెంకన్న, కంచర్ల శంకర్ రెడ్డి, కన్నెబోయిన మురళీకృష్ణ, ధామనూరి నాగరాజు, పాలకూరి వెంకన్న, సతీష్, పాల్గొన్నారు.



## బాలికలపై జరిగే ఆకృత్యాలు అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరి బాధ్యత




**చిట్యాల : ( నవంబర్ 15 ) అక్షర కలం**

ప్రస్తుతం సమాజంలో బాలికలపై జరిగే ఆకృత్యాలను అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ మునుగోడు ప్రాజెక్టు డైరెక్టర్ సిడిపిఓ లావణ్య కుమారి అన్నారు. శనివారం చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, గుండ్రంపల్లి గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగే భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా లింగ నిర్ధారణ, భృణ హత్యలు, బాల్యవివాహాలు, శిశు విక్రయాలు, గంజాయి, బాలికలపై జరిగే దాడులు వంటి వాటిని ధైర్యంగా ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరి సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా బాలికలు వారి తల్లిదండ్రులు ఇలాంటి చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే అలాంటి చర్యల నుండి వారిని వారు సంరక్షించుకోవడం జరుగుతుందన్నారు. బాలికలు ఏదైనా అభ్యంతరకర విషయాలపై 1098, 100,1908, 181 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడి టీచర్లు సుజాత, గీత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులను ఎదుర్కొనేందుకు స్వీయ రక్షణ పాటించాలి

### – ఏరియా పర్సనల్ డివై జియం సిహెచ్. అశోక్

**మందమర్రి నవంబర్ 15 అక్షర కలం ప్రతినిధి:-**

స్కౌట్స్ అండ్ గైడ్స్ లో శిక్షణ తీసుకుంటే క్రమశిక్షణతో పాటు సేవా భావం పెరుగుతుందని,



విపత్తులను ఎదుర్కొనే ముందు స్వీయ రక్షణ పాటించాలని ఏరియా పర్సనల్ డివై జియం సిహెచ్. అశోక్ సూచించారు. మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి కాలరీస్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజాస్టర్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ క్యాంప్ ఫర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అవగాహన శిక్షణ శిబిరానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం అధ్యక్షత వహించగా, పర్సనల్ డివై జియం అశోక్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 15 నుండి 17 వరకు నిర్వహించబోయే స్కౌట్స్ అండ్ గైడ్స్ విపత్తు నిర్వహణ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. చిన్న వయసు నుండి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో శిక్షణ పొందడం వల్ల క్రమశిక్షణ సేవాభావం ఆత్మరక్షణ అంశాలపై అవగాహన పెరుగుతుందన్నారు. అనుకోని విపత్తుల సంభవించినప్పుడు ప్రమాదంలో ఉన్న వారిని రక్షించేందుకు సిద్ధపడే ముందు విద్యార్థులకు ఆత్మ రక్షణ సూత్రాలు, రక్షించాల్సిన విధులపై అవగాహన సూచనలు మూడు రోజులపాటు నిర్వహించబోయే శిక్షణ శిబిరంలో తెలియజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ లీడర్ వెంకటస్వామి, సింగరేణి హై స్కూల్ పిటి (గొలేటి) భాస్కర్, ఇంచార్జ్ ఏ. శ్రీనివాస్, పిఆర్ఓ దయాకర్, స్కౌట్ గైడ్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక ఫిల్టర్ ధ్వంసం



**అక్షర కలం, ఆమనగల్లు :**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ఫిల్టర్ లను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమనగల్ ఎస్సై వెంకటేష్ తెలిపారు . ఆమనగల్లు మండల రెవెన్యూ అధికారుల ఉత్తర్వుల ప్రకారం మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామ శివారులో పర్వతాలు, శ్రీశైలం నిర్వహిస్తున్న అక్రమ ఇసుక ఫిల్టర్ ను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి, బైండోవర్ చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# కమ్మ వనసమారాధనకు భారీ ఏర్పాట్లు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మంలో ఆదివారం జరగనున్న కార్తీక మాస కమ్మ వనసమారాధనకు భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి కార్యక్రమం మరింత ఘనంగా, సమగ్రంగా నిర్వహించేందుకు కమ్మ మహాజన సంఘం ప్రత్యేక ప్రణాళికతో ముందుకొచ్చింది.వేదిక చుట్టుప్రక్కల 16 ఎకరాల్లో పూజా స్థలం, శివాలయం, సభావేదిక, సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు, భోజనశాలలు, ఎన్టీఆర్ ఫోటో గ్యాలరీ, పిల్లలు%-%మహిళల కోసం ప్రత్యేక పోటీ ప్రాంగణాలు, కబడ్డీతో సహా పలు క్రీడల కోసం ప్రత్యేక మైదానాలు



సిద్ధం చేశారు. వాహనాల రద్దీ దృష్ట్యా 45 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.వైరా రోడ్ నుంచి వచ్చే వాహనాలకు గొల్లగూడెం%-%కొత్తగూడెం రోడ్ ద్వారా ప్రత్యేక ఎంట్రీ మార్గం కల్పించారు. తోట ఎదురుగా కుడి వైపు పార్క్ చేసిన వాహనాలకు అశ్విని (ఆదిత్య) నర్సింగ్ స్కూల్ వెనుక నుంచి ఆర్టీసీ కాలనీ, మధురానగర్%-%1 మీదుగా గొల్లగూడెం రోడ్‌కు ఎగ్జిట్ మార్గం ఏర్పాటు చేశారు. తోట ఎడమవైపు పార్కింగ్ చేసిన వాహనాలు బృందావనం వెంచర్%-%ఎడ్గా వైపు నుంచి గొల్లగూడెం రోడ్‌కు వెళ్లేలా మార్గాలు ఏర్పాటు చేశారు. త్రీటౌన్, వన్‌టౌన్ ప్రాంతాలనుంచి వచ్చే వాహనాలకు అల్లిపురం రోడ్, చిన్న తోట ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ కల్పించారు.ఈ వనసమారాధనలో భక్తి కార్యక్రమాలు, దేవతారాధనలు, పిల్లల గేమ్స్, మహిళల పోటీలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రస్, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు సంప్రదాయ కళలను ప్రతిబింబించే వినోద కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అదనంగా, సినీ కళాకారుల సంగీత విభావరి, కబడ్డీతో సహా పలు క్రీడా పోటీలు కూడా నిర్వహించనున్నారు. సమాజంలో ఏకతా భావం, బంధుత్వం, పరస్పర అవగాహన పెంపొందించే వేదికగా కమ్మ వనసమారాధన రూపుదిద్దుకుంటోంది. కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో సభ్యులు, యువత, మహిళలు పాల్గొనే అవకాశం ఉంది.ఈ మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకుల్ల నీరజ, వివిధ సంస్థల చైర్మన్లు, జిల్లా నాయకులు తదితరులు హాజరుకానున్నారు. కార్తీకమాస ఆధ్యాత్మికత, తెలుగు సంస్కృతి సారాన్ని ప్రతిబింబించేలా ఈ వనసమారాధన ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది.

# భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకలు ఘనంగా చర్ల ఆదివాసీ జేఏసీ

**అక్షర కలం/భద్రాచలం**

చర్ల ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి. రామకృష్ణ,మాట్లాడుతూ బిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలు సత్కారించుకుంటూ భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ్ దివస్ ప్రకటించింది. పద్దెనిమిదొ వ శతాబ్దంలో ఆదివాసులపై ఆంగ్లేయులు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమానికి తెరలేపిన మొదటి ఆదివాసి ఉద్యమ నాయకుడు బిర్సా ముండ ఆదివాసుల హక్కులు మ నటే మా రాజ్యం అనే నినాదంతో ఆదివాసి మొదటి స్వతంత్ర సమరయోధుడిగా గుర్తింపు చెందారు. ఆ మహనీయుడిని గుర్తు చేసుకుంటూ యువత ఉద్యమం చేయాలని. భారత ఆదివాసి గిరిజన ఉద్యమానికి ప్రాణం పోసిన మహోన్నత వీరుడు గిరిజనుల స్వాతంత్రం యుద్ధ దిక్సూచి ప్రేమతో ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి ఆయన చూపిన ధైర్యం నిస్వార్ధ సేవా మార్గం పోరాటం గిరిజనుల గౌరవం అణగారిన వర్గాల హక్కుల కోసం నిబద్ధత ముందుకు సాగిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం ప్రతి ఒక్కరు బీర్స ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు హక్కుల సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆదివాసి సమాజానికి తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆదివాసి నాయక్ పోడు సంఘం రాష్ట్ర నాయకులు పున్నం. రామకృష్ణ, నూగూరు తాలూకా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప. శ్రీనివాస్, ఆదివాసి మహిళా నాయకురాలు భీరబోయిన. రాణి, గొండ్వాన సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. వరప్రసాద్, ఆదివాసి విద్యార్థి జేఏసీ కో కన్వీనర్ ఇర్ప. ప్రకాష్,తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం. కన్నారావు, మాజీ మత్స్య సొసైటీ చైర్మన్ శ్యామల, లక్ష్మణ్,ఆదివాసీనియర్ ఉద్యమకారులు.యాలం. నరసింహారావు, కారం.విజయ్, పొడెం.జగదీష్,బిరబోయిన. శేఖర్, మడకం. రాజశేఖర్, తాటి. శ్రీను, ఇరుప.రామకృష్ణ, కనితి.శ్రీను, యలగాల. త్రిమూర్తులు, యలకం. ఆదినారాయణ,తదితరులు పాల్గొన్నారు.



# పనుల పునరుద్ధరకు చర్యలు

**2771 ఎకరాల భూసేకరణ కు**

**1917 ఎకరాల సేకరణ**

**854 ఎకరాలకు అవార్డు పాస్ అయిన చెల్లింపులు చేయవలసి ఉంది**

**రిజర్వాయర్ పూర్తయితే గ్రావిటీ ద్వారా ఆయకట్టుకు సాగునీరు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (చెరువు) కింద దెబ్బతిన్న పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా



కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులతో కలిసి కొండమల్లేపల్లి మండలం, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పాత చెరువు) ను పరిశీలించారు. ఒకటవ వీయర్ నుండి 5 వ వీయర్ వరకు కాలినడకన పర్యటిస్తూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద వర్షాలకు తెగిపోయిన కాలువలు, దెబ్బ



తిన్న రహదారి, బాట, కట్ట పరిస్థితిని పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి పేర్వాల రిజర్వాయర్ నిండి పొంగి ప్రవహించి ప్రమాద స్థాయికి చేరుకోగా దానికి అనుకొని ఉన్న రెండు తాండాలు హీర్యా తండా, సింగ్యా తండా ప్రజలను ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించిన విషయం తెలిసిందే. పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద దెబ్బ తిన్న పనుల పునరుద్ధరణకు జిల్లా యంత్రాంగం ఎఫ్ డి ఆర్ కింద ప్రతిపాదనలు పంపించడం జరిగింది.అయితే భారీ వర్షానికి తెగిపోయిన, దెబ్బ తిన్న కాలువలు, కట్టతో పాటు, కట్టమీద నుండి హీర్యా తండా, సింగ్యా తండా, అలాగే మరో రెండు తాండాలైన గుడి తండా, కారోబార్ తాండలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ స్థిరీకరణ,సామర్థ్యం , ఎత్తు పెంచితే మునకకు గురయ్యే విస్తీర్ణం, గ్రామాలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల రిజర్వాయర్ కింద దెబ్బతిన్న కాలువలు, కట్ట, రహదారి పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పెండ్లి పాకాల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రస్తుత పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పాత) నీటి నిలువ సామర్థ్యం 251.5 ఎఫ్ఆర్ఎల్ ఉండగా, హీర్య తండా, గుడి తండా, పత్యా తండాలు పూర్తి రిజర్వాయర్ సామర్థ్యానికి బయట ఉన్నప్పటికీ ప్రస్తుత కట్ట సామర్థ్యాన్ని పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచితే ఇవన్నీ మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం పెండ్లిపాకల రిజర్వాయర్ (చెరువు)సామర్థ్యం 0.54 టీఎంసీల మేర ఉండగా, దీనిని 2.2 టీఎంసీలకు పెంచినట్లయితే ఈ నాలుగు తండాలు మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తు పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచేందుకుగాను, 1204 కోట్ల రూపాయలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా 2771 ఎకరాలు భూసేకరణ అవసరం కాగా, ఇప్పటివరకు 1917 ఎకరాలు పూర్తి చేయడం జరిగింది. 854 ఎకరాలకు అవార్డు పాస్ అయినప్పటికీ చెల్లింపులు చేయవలసి ఉంది.ఈ రిజర్వాయర్ పూర్తయితే గ్రావిటీ ద్వారా నల్గొండ జిల్లాలోని ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ భద్రు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూనాయక్, డిఈ రాములు, ఏఈఈ భాస్కర్ రావు, శ్రవణ్, సతీష్, తదితరులు ఉన్నారు.

# పంతులకు "పరీక్ష"

**టెట్.. తప్పనిసరి**

**ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసిన ఎన్ సిటీఈ**

**విడుదలైన టెట్ నోటిఫికేషన్**

**ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ**

**ఇన్ సర్వీస్ వాళ్లూ అర్హత సాధించాల్సిందే**

**2010కి ముందు నియమితులైన వారిలో టెన్షన్**

**నల్లగొండ జిల్లాలో సుమారు**

**4 వేల మంది టెట్ లేని ఉపాధ్యాయులు**




**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) అంశంఉపాధ్యాయ వర్గాల్లో మరోమారు చర్చకు దారితీసింది. సెప్టెంబరు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు. తాజాగా నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్సీటీఈ) విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం టెట్ అర్హత తప్పనిసరి అవనుండటంతో ఉపాధ్యాయులలో ఆందోళన నెలకొంది.

## సీనియర్ల భవిష్యత్ పై అనిశ్చితి...

ఇప్పటికే 20 ఏళ్లకుపైగా ఉపాధ్యాయ వృత్తిలో కొన సాగుతున్న చాలామందికి టెట్ అర్హత లేదు. దీంతో భవిష్యత్, పదోన్నతులు, బదిలీలు, వేతన ఇంక్రిమెంట్లు ప్రభావితమవు తాయన్న భయం వారిని పట్టుకుంది. నియామక సమయంలో టెట్ విధానం లేకపోయినా, ఇప్పుడు మధ్యలో మార్గదర్శకాలు మార్చడం అన్యాయం అని వారు వాదిస్తున్నారు. విద్యాశాఖ మాత్రం కేంద్ర మార్గదర్శకాలను అనుసరించి టెట్ ప్రమాణా లను అమలుచేయక తప్పదని పేర్కొంటోంది.

## సంఘాల్లో చర్చలు...

తాజా మార్గదర్శకాలపై జిల్లా ఉపాధ్యాయ సంఘాలు చర్చలు ప్రారంభించాయి. కొందరు టెట్ పరీక్షకు సిద్ధమవుతుండగా, మరి కొందరు న్యాయపరమైన మార్గాలపై ఆలోచిస్తున్నారు. ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని అంచనా వేయడం అవసరమే అయిన, ఇప్పటికే సర్వీసులో ఉన్న వారికి ప్రత్యేక మినహాయింపు లేదా ప్రత్యామ్నాయ విధానం ఉండాలని సంఘాలు కోరుతున్నాయి. 2010కి ముందే నియమితులైన వారితోపాటు తర్వాత పదోన్నతులు పొందినవారిలోనూ అయోమయం నెలకొంది.

## 4 వేల మంది టెట్ లేనివారే..!

నల్గొండ జిల్లాలో 1127 ప్రైమరీ,128 యుపిఎస్, 229 హై స్కూల్ లు ఉన్నాయి. ఈ పాఠశాలలో సుమారు రెండు లక్షలకు పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మొత్తం 6500 మంది ఉపాధ్యాయులు ఉండగా అందులో స్కూల్ అసిస్టెంట్లు 3500 మంది, గెజిటెడ్ హెచ్ఎంలు 235, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు 208 మంది, ఇంకా మిగతా ఇతర టీచర్లు ఉన్నారు. అయితే వీరిలో సుమారు 4000 మంది టీచర్లకు టెట్ లేదు. వీరంతా 2009 తర్వాత నియామకమైన టీచర్లు.ఇక ఐదేళ్లలోపు సర్వీస్ ఉన్న టీచర్లు నల్లగొండ జిల్లాలో 1000 మంది ఉన్నారు. అయితే 4 వేల మంది ఉపాధ్యాయులకు టెట్ అర్హత లేకపోవడం గమనార్హం. ఈ పరిస్థితి జిల్లాలో విద్యా వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. సుప్రీంకోర్టు తీర్పు, ఎన్సీటీఈ మార్గదర్శకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు.



అయితే తాజాగా టెట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయవర్గాలంతా టెట్ అంశంపైనే చర్చించుకుంటున్నారు. విద్య హక్కు చట్టంలోని అర్హత నిబంధనలను ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని సంఘాలు కోరుతున్నాయి. ఇందుకోసం సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్లు పెద్ద ఎత్తున దాఖలవుతున్నాయి. ఉభయ సభల ఆమోదంతో చట్టసవరణ ద్వారా పరిష్కారం సాధ్యమని నాయకులు భావిస్తున్నారు.

## టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) అంటే...

విద్యాహక్కు చట్టం ప్రకారం 2010 నుంచి టెట్ అమల్లోకి వచ్చింది. అంతకముందు నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్ రాయాలి. ఎస్జీటీలు అయితే టెట్ పేపర్-1 స్కూల్ అసిస్టెంట్ అయితే పేపర్-2 రాయాలి. 30 సెప్టెంబర్ 2030 లోపు ఉద్యోగ విరమణ చేసేవారు రాయనవసరం లేదు. అయితే ఐదేళ్లలో ప్రమోషన్ పొందాలంటే టెట్ తప్పనిసరి. ఐదేళ్లకు పైగా సర్వీస్ ఉన్నవారు తప్పనిసరిగా రెండేళ్లలో టెట్ అర్హత సాధించాలి.

## ప్రారంభమైన ధరకస్తుల స్వీకరణ...

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ వృత్తిని ఆశించే అభ్యర్థులకు తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీటెట్) జనవరి 2026 నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ ను ప్రభుత్వం విడుదల చేసింది. టెట్ పరీక్షలు ఆన్లైన్ మోడ్ లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటి) నిర్వహించనున్నారు. శనివారం నుండి ఈనెల 29 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను 2026 జనవరి 3 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

## సవరణ చేయాలి.... పెరుమాళ్ళ వెంకటేశం (టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి )

విద్యాహక్కు చట్టంలోని 23వ పేరాను సవరించాలి. సీనియర్లకు మినహాయింపు ఇవ్వాలి. దశాబ్దాల కితం నియామకమై ఏళ్ల తరబడి సర్వీసున్న వున్నా ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి. కాలానుగుణంగా నాణ్యమైన బోధన కోసం అర్హతల్లో మార్పు ఆహ్వానించ దగ్గ విషయమే అయినా ఇదివరకే సర్వీసులో చేరిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు సడలింపు ఉండాలి. ఆ దిశగా కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు ఆలోచించి విద్య హక్కు చట్టానికి సవరణ చేయాలి.

అక్షరకలం APTELRNI No. 2009/27246

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నెలాఖరు నాటికి పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**



పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై శనివారం ఆమె గృహనిర్మాణ శాఖ పీడి,ఆర్డీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దాదాపుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయ్యాయని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు. ఇందులో భాగంగా బుధవారం నాటికి లబ్ధిదారుల జాబితాలను రూపొందించాలని, లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నచోట శు క్రవారం లాటరీ ద్వారా ఎంపిక చేయాలని, ఎంపికైన లబ్ధిదారులకు. ఇండ్లను పంపిణీ చేసేందుకుగాను శనివారం నాటికి ప్రొసీడింగ్స్ సిద్ధం చేయాలని, సంబంధిత శాసనసభ్యుల సమ్మతితో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మంత్రుల ద్వారా లబ్దిదారులకి ఇండ్లను పంపిణీ చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలాంటి ఆరోపణలకు తావివ్వకుండా, జీవోలోని నియమ, నిబంధనల ప్రకారం ప్రక్రియ మొత్తం నిర్వహించాలని, ప్రత్యేకించి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మొత్తం వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ తోపాటు, ఆర్డీవోలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తయారు చేయాల్సిన ప్రొసీడింగ్స్, తదితర అంశాలపై మాట్లాడారు. కొన్ని ఇళ్లకు ఇదివరకే ప్రభుత్వం చెల్లింపులు చేయడం జరిగిందని, లబ్ధిదారులకు కేటాయించిన తర్వాత తక్కిన బ్యాలెన్స్ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలోపే నేరుగా జమ చేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని ఆమె గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని ఆమె ఆదేశించారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, తహసిల్దార్లు, తదితరులు మాట్లాడారు.

## దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్న భక్తులు..





**అక్షర కలం నల్లగొండ**

కార్తీక మాసం సందర్భంగా మిర్యాలగూడ రోడ్ లోని హ్యాపీ హోమ్స్ లో కాలనీ ప్రజలు తులసి చెట్టు వద్ద అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి తులసి పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భారీ లింగాకారానికి దీపాలు వెలిగించి భక్తి చాటుకున్నారు ఈ కార్యక్రమంలో భూక్య పద్మానాయక్, సుజాత, నాగమణి, వసుంధర, సరళ, మంగ, రమా, సీత, శారద, దీప తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర ఇండస్ట్రీస్ ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ .





**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, నవంబర్ 15.)**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో మిత్ర ఇండస్ట్రీస్ ను పరిశీలించారు నారాయణపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, పూర్తిస్థాయిలో వసతులు ఉన్నాయా రైతుల కు సౌకర్యాలు ఉన్నాయా అని మిత్ర ఇండస్ట్రీస్ యజమాని పీర్ మైనుద్దీన్ దగ్గర పూర్తిస్థాయిలో ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు, అనంతరం మిత్ర ఇండస్ట్రీస్ కు సంబంధించిన డాక్యుమెంట్లను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు . డిఎంఓ ,డీఎస్ఓ జిల్లా అధికారులు ఉన్నారు.

## భగవాన్ బీర్సా ముండా 150వ జయంతి.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,15)**

కార్యక్రమాన్ని మరికల్ ల్లోని ప్రతిభ హై స్కూల్లో నిర్వహించడం జరిగింది జరిగింది ఇందులో స్కూల్ ప్రిన్సిపాల్ మరియు జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ నవంబర్ 5 జనజాతి గౌరవ దివస్భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు భగవాన్ బిర్సా ముండా బ్రిటీష్, మతమార్పిడులపై అగ్నిజ్వాలగా వెలిగిన వీరుడు(జల%జమీన్ తత్వానికి పునాది వేసిన ఆదివాసీ వీరుడు)భారత స్వాతంత్ర్య చరిత్రలో గాంధీ, సుభాష్‌చంద్రబోస్, అల్లూరి, భగత్‌సింగ్ వంటి వీరుల పేర్లు మనకు సుపరిచితం. కానీ ఈ వీరులందరికంటే ముందే అరణ్యాల్లో అగ్నిజ్వాలగా లేచిన గిరిజన మహావీరుడు ఉన్నాడు. ఆయన భగవాన్ బిర్సా ముండా!జార?ండ్‌లోని ఉళిహాటు గ్రామంలో 1875 నవంబర్ 15న తండ్రి సుగనా ముండా, తల్లి కర్మి హాతు దంపతులకు జన్మించిన బిర్సా ముండా, కేవలం 25 ఏళ్ల వయసులోనే బ్రిటీష్ పాలనకు సవాలు చేశాడు. ఆయన జీవితం గిరిజన ఆత్మగౌరవానికి, భారత స్వాతంత్ర్యానికి, ప్రకృతి పరిరక్షణకు ప్రతీక.బిర్సా పుట్టగానే మన సంరక్షకుడు జన్మించాడని, భూపిత ('ధర్తీ కా అభా') వచ్చాడని ధర్తీ అబా బిర్సా ముండా అమరుడు!"భారత గిరిజన సమాజం ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆయన స్ఫూర్తి శాశ్వతం. ఈ



కార్యక్రమంలో మరికల్ నగర కార్యదర్శి యజ్ఞ భరత్, రాకేష్, బాలరాజ్, మరియు విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## నవీన్ యాదవ్ గెలుపు ఆనందదాయకం....

**– మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్...**

**మెదక్, నవంబర్ 15 (అక్షర కలం):**



జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానంలో నవీన్ యాదవ్ కాంగ్రెస్ జెండా ఎగురవేయడం సంతోషకరమని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరో అద్భుత విజయాన్ని అందుకుందని ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో ఎన్ని రకాల దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అడ్డుకోలేక పోయారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు బీసీలకు రాజకీయ ప్రాధాన్యం, సమాగ్ర హక్కులు సాధించడంలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని నవీన్ యాదవ్ గెలుపు ప్రజల విజయమని భాగ్యరాజ్ అన్నారు.

## వయోవృద్ధుల జిల్లా ర్యాలీ హక్కుల పై అవగాహనా ర్యాలీ

**అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం**




**సూర్యాపేట అక్షర కలం**

వారోత్సవాలలో భాగంగా సూర్యాపేట జిల్లా లో గాంధీ పార్కు నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు వయోవృద్ధుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. అట్టి ర్యాలీ ని జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవర్ ఆదేశానుసారం గా జిల్లా సంక్షేమ అధికారి శ్రీ.కె నరసింహ రావు గారు జెండా ఊపి ప్రారంభించారు.వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సంక్షేమం కోసం పాటు పడుతున్నామని తెలిపారు.తల్లి దండ్రుల బాధ్యత పిల్లలదే అని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని లేనిచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.గాంధీ పార్కు నుండి ర్యాలీగా వయోవృద్ధులు నినాదాలు ఇచ్చుకుంటూ మినీ ట్యాంక్ బండ్(సద్దల చెరువు )వరకు పాల్గొనారు మరియు ట్యాంక్ బండ్ వద్ద వయో వృద్ధుల అవగాహనా ప్రతిజ్ఞ చేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ మరియు వయో వృద్ధుల అసోసియేషన్ అధ్యక్షులు ,సభ్యులు %ంస%.హమీద్ ఖాన్,కృష్ణ రెడ్డి,రామకృష్ణ రెడ్డి ,కాకి మల్లారెడ్డి, సిడిపివో లు ,సుబ్బలక్ష్మి,కిరణ్మయి, శ్రీజ,,సూపర్ వైజర్స్ ,వినోద్ కుమార్, సిబ్బంది పాల్గొనారు.

## మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేత

**అక్షర కలం, ఆమనగల్లు :**

జిల్లాలో వీధి కుక్కల బెడద ఎక్కువతోంది. పురపాలికతో పాటు గ్రామాల్లో వీటి సంఖ్య వేగంగా పెరుగుతోంది. దీంతో నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం శాపంగా మారుతుంది. పట్టణాల్లో కుక్కల నియంత్రణకు చేపట్టిన చర్యలు శూన్యం. కుక్కల బెడద నుండి కాపాడాలని కోరుతూ ఆమనగల్లు మున్సిపల్ కమీషనర్ శంకర్ నాయక్ కు ఐదవ వార్డు యువకులు వినతి పత్రం అందజేశారు. వివిధ పనుల నిమిత్తం వెళ్తున్న ఐదుగురిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచిన సంఘటనలున్నాయి. కుక్కలు స్వైర విహారం చేస్తూ బయటకు




వెళ్లాలంటే మహిళలు, పిల్లలు, వృద్దులు జంకుతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారిపై కూడా ఎక్కడ దాడి చేస్తాయోనని యువకులు భయాందోళనలకు గురవుతున్నారు. కుక్కల బారి నుండి కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో వస్పుల మహేష్, వస్పుల కృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ నిర్వహణ....

**-అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సమీక్ష....**





**మెదక్, నవంబర్ 15 (అక్షర కలం):-**

శనివారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి పరేడ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ హాజరై సమీక్ష నిర్వహించారు.అదనపు ఎస్పీ సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, యూనిఫాం డ్రస్ కోడ్, మరియు విధుల పట్ల చూపుతున్న చురుకుదనాన్ని సమీక్షించారు. అదనపు ఎస్పీ ఈ సందర్బంగా మాట్లాడుతూ పరేడ్ సిబ్బంది ఫిట్‌నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద మరియు వినయంతో వ్యవహరించి ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలి అని సూచించారు. నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ పరేడ్ లో మెదక్ డి.ఎస్.పి డి.ఎస్.పి ప్రసన్న కుమార్, ఏఆర్ డి.ఎస్.పి రంగా నాయక్, రాజా శేఖర్ రెడ్డి , సీసీస్ ఇన్స్పెక్టర్ శ్రీ. కృష్ణ మూర్తి , ఆర్ఐ శ్రీ శైలందర్ ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

## రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్ట్, నక్కలగండి తండా ఆర్ అండ్ ఆర్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం పరిశీలించారు. గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో వరద పరిస్థితిని ఆమె పరిశీలించారు. ముఖ్యంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నక్కలగంటి తాండ, అలాగే రిజర్వాయర్ కట్టను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తయినందున తక్కిన 5 శాతం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిండి ప్రాజెక్టు దిగువ బాగాన ఉన్న రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి ఊట నీటి కారణంగా తమకు ఇబ్బంది కలుగుతున్నదని, తమకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డిఓ రమణా రెడ్డి, పర్యవేక్షక ఇంజనీర్ భద్రు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, డిఈ చక్రపాణి, పవన్, తదితరులు ఉన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955